

# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 4, మార్చి 2025 | 16 పేజీలు

2లో...

## చారిత్రాత్మక తీర్పు

ఈ తీర్పు టీచర్లకు, మోదీకి అంకితం

చెల్లని ఓట్లు దురదృష్టకరం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి..

# కొమురయ్య గెలుపు



## కొనసాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల కౌంటింగ్

**కరీంనగర్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 8 గంటల నుంచి ఉమ్మడి కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాలకు సంబధించిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది.. 15 జిల్లాలోని నియోజక వర్గాలకి సంబధించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం ఓట్లు 3,55,159 ఉండగా అందులో పోలైన ఓట్లు 2,50,328 ఉన్నాయి. లక్ష ఓట్లను విభజిస్తే అందులో సుమారు 8 వేల చెల్లని ఓట్లు ఉన్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.చెల్లని ఓట్లతో ఎవరికి ప్లస్ ఎవరికి మైనస్ అవుతుందో అనే చర్చ కొనసాగుతోంది..

ఇదిలా ఉండగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కోసం పోటీ చేసిన అభ్యర్థులు ఇలా చెల్లని ఓట్లు పడటం,కేవలం ఎన్నికల సంఘం సరైన అవగాహన కల్పించక పోవడంతోనే ఇలా జరిగిందని ఆరోపిస్తూ కౌంటింగ్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు..

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి గెలుపు:**

ఇక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విషయానికి వస్తె మొత్తం ఓట్లు 27088 ఉండగా అందులో పొలైన ఓట్లు 25041 (92.17శాతం) ఉన్నాయి.. చెల్లుబాటు అయిన ఓట్లు 24144 ఉండగా చెల్లని ఓట్లు 897 ఉన్నాయి.. మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్

2లో..


### పరీక్షల విధుల కేటాయింపులో..

# ఇష్టారాజ్యం

- జిల్లాలో 28 పరీక్ష కేంద్రాలు
- ఇంటర్ పరీక్షల నిర్వహణలో బోర్డు నిబంధనలు బేఖాతర్
- సీనియార్టీ ప్రకారం విధులు కేటాయించని వైనం
- అనువైన సెంటర్లకు సి ఎస్ డి ఓ సిట్టింగ్స్ స్క్వాడ్స్ నియమించిన వైనం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రభుత్వం ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించినప్పటికీ నిబంధన అతిక్రమించి పరీక్ష ల విధుల కేటాయింపులో జూనియర్లకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు వారికి అనుకూలమైన సెంటర్లలో విధులు కేటాయించారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు పరీక్ష విధుల కేటాయింపులలో ఇంటర్ బోర్డు నిబంధనలు ఏమాత్రం పాటించలేదని వారిష్టా రాజ్యాంగ విధులు కేటాయించారని సీనియర్లు జూనియర్ లు గా, జూనియర్లను సీనియర్ లాగా విధులు కేటాయించి అవమాన పరచడం ఎంతవరకు సమంజసం అని వెంటనే నిబంధన ప్రకారం విధులు కేటాయించాలని పలువురు సీనియర్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.



2లో..

# అదిగో పులి

- అడవీ శ్రీరాంపూర్‌లో పెద్దపల్లి అడుగుల గుర్తింపు
- జాడను గుర్తించలేని అధికారులు
- భయాందోళనలో మండల ప్రజలు

## ఇదిగో తోక..?

**ముత్తారం, ప్రభాతవార్త**

అదిగో పులి... ఇదిగో తోక... అన్న చందంగా తయారయ్యింది పెద్ద పులి జాడ. ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామం కోయ చెరువు సమీపంలో ఆదివారం పెద్ద పులి అడుగులను ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. అయితే పులి ఎటు వైపు ఉంది, ఏ మార్గం గుండా ప్రయాణం చేస్తుందో అటవీ శాఖ అధికారులు



2లో..

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి గెలుపు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు సోమవారం రాత్రి ముగిసింది. గెలుపు కోటా ఓట్లు 12073 గా నిర్ధారణ కాగా బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య 12959 ఓట్లు సాధించగా వంగ మహేందర్ రెడ్డి 7182, అశోక్ కుమార్ 2621, కూర రఘోత్తం రెడ్డి 428 ఓట్లు సాధించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య విజయం సాధించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు...

**ఎటు తెలని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక:**

ఉదయం 8 గంటలకు ప్రారంభం అయిన కౌంటింగ్ లో రాత్రి 9:30 గంటల వరకు కేవలం లక్ష ఓట్లు మాత్రమే ప్రాథమిక లెక్కింపు జరిగింది. అందులో సుమారు 8000 ఓట్లు మాత్రమే చెల్లుబాటు కాలేదని ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు.

92 వేల ఓట్లు చెల్లుబాటు అయ్యాయి. ఇంకా 1,50,000 ఓట్లలో చెల్లని ఓట్లు, సరైన ఓట్లను గుర్తించి లెక్కించాల్సి ఉంది. మంగళవారం సాయంత్రం వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే అవకాశం ఉండగా తుది ఫలితాలు వెలువడే వరకు మరింత సమయం పట్టే అవకాశం లేకపోలేదని ఎన్నికల అధికారులు వెల్లడించారు.



# అదిగో పులి...

**(మొదటి పేజీ తరువాయి..)**

గుర్తించ లేకపోతున్నారు. అటవీ ప్రాంతంలో సిసి కెమరాలు లేకపోవడంతో పులి జాడ లభించడం లేదు. పులి వయస్సు సుమారు 4 సంవత్సరాల వయస్సు ఉంటుందని అడుగుల కొలతలను బట్టి అటవీ శాఖ అధికారులు అంఛనా వేస్తున్నారు. గతంలో మచ్చుపేట వద్ద ఆవుల మందపై పులి దాడి చేయగా, అందులో ఒక ఆవు మృతి చెందింది. ఈ క్రమంలో మృతి చెందిన ఆవు కళేబరం వద్ద ఫారెస్ట్ అధికారులు సిసి కెమరాలు ఏర్పాటు చేసినప్పటికీ ఆ వైపు గుండా పులి మళ్లీ కనిపించలేదు. అంతేగాకుండా గత నాలుగు సంవత్సరాల క్రితం కూడా పులి ముత్తారం మండల పరిధిలో సంచరించినట్లు అధికారులు గుర్తించారు. మళ్లీ పులి ఆదివారం మండలంలో కోయ చెరువు వద్ద సంచరించినట్లు అధికారులు ధృవీకరించడంతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దీంతో ఫారెస్ట్ అధికారులు పశువుల మేతకు వెళ్లే వారు, పొలాల వద్దకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగక ముందే అధికారులు పులి జాడను గుర్తించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పరీక్షల విధుల కేటాయింపులో ఇష్టారాజ్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

బుధవారం నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం జగిత్యాల జిల్లాలో 28 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ కోసం గాను పలువురు అధ్యాపకులకు సిఎస్, డిఓ, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర పరీక్ష విధులను కేటాయించారు. అయితే జగిత్యాల జిల్లాలో మాత్రం ఇంటర్ బోర్డు నిబంధనలను పాటించకుండా పరీక్ష నిర్వహణ విధుల కేటాయింపులో జిల్లా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాంట్రాక్టు లెక్చరర్లుగా పనిచేసి పర్మినెంట్ అయిన అధ్యాపకులకు ఇప్పటివరకు సర్వీస్ సీనియారిటీ ప్రకారం విధులను కేటాయించగా.. ఈ ఏడాది మాత్రం పుట్టిన తేదీ సీనియారిటీ ఆధారంగా విధులను కేటాయించామని అధికారులు పేర్కొంటున్నారు. అయితే జిల్లా ఇంటర్ పరీక్ష నిర్వహణ అధికారులు రూపొందించిన పుట్టిన తేదీ సీనియారిటీ జాబితా తప్పులతడకగా ఉంది. తమకు అనుకూలంగా ఉన్న వారిని సీనియర్లుగా గుర్తించి వారికి అనువైన సెంటర్లలో విధులను కేటాయించారు. పుట్టిన తేదీ ప్రకారం సీనియర్లు అయినవారికి రెండో ప్రాధాన్యత కలిగిన డిపార్ట్మెంటల్ ఆఫీసర్ విధులను, జూనియర్లకి మొదటి ప్రాధాన్యత కలిగిన చీఫ్ సూపరింటెంట్ విధులను కేటాయించారు. అధ్యాపకులు పనిచేస్తున్న కళాశాల నుండి 25 కిలోమీటర్ల పరిధిలోపు గల ఇతర కళాశాలలకు మాత్రమే డ్యూటీలు వెయ్యాలన్న బోర్డు నిబంధనలను ఉల్లంఘించి, 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉన్న కళాశాలల్లో విధులను కేటాయించారు. సిఎస్, డిఓ లుగా నియమించబడడానికి అర్హతలు కలిగిన పలువురు అధ్యాపకులకు విధులను కేటాయించకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకంటే వయసులోనూ, సర్వీసులోనూ జూనియర్లకు విధుల కేటాయింపు లో మొదటి ప్రాధాన్యత ఇచ్చి, తమను వారి కింద అసిస్టెంట్లుగా నియమించడంతో పలువురు మహిళా అధ్యాపకులు కన్నీరు మున్నీరవుతున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎయిడెడ్ కళాశాలలు , గురుకుల కళాశాలలు, మోడల్ స్కూల్లు, కేజీబీవీ లలో పనిచేస్తున్న అధ్యాపకులకు విధులను కేటాయించిన తర్వాతే పిడీలు, లైబ్రేరియన్ లకు పరీక్ష విధులను కేటాయించాలన్న బోర్డు నిబంధనలను తుంగలో తొక్కి.. లైబ్రేరియన్లకు నేరుగా పరీక్ష విధులను కేటాయించారు. గతంలో ఎలాంటి పరీక్షా నిర్వహణ అనుభవం లేనటువంటి అధ్యాపకులకు కీలకమైన సిట్టింగ్ స్క్వాడ్ విధులను కేటాయించారు. ఒకే కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్ లను వేరు వేరు కళాశాలలో సిఎస్, డివో లుగా నియమించాలన్న నిబంధన ఉన్నప్పటికీ... ఎన్ ఎస్ వి జూనియర్ కాలేజ్ జగిత్యాల, నేతాజీ వోకేషనల్ కాలేజ్ జగిత్యాల, ప్రణతి జూనియర్ కాలేజ్ రాయికల్ తోపాటు పలు జూనియర్ కాలేజీలలో పనిచేస్తున్న వారిని కేంద్రాలలో అదే కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు పరీక్ష నిర్వహణ విధులను కేటాయించినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ లకు ఇతర పరీక్ష విధులను కేటాయించినట్లయితే అదే కళాశాలలో సీనియర్ లెక్చరర్లని సిఎస్ లుగా నియమించాల్సి ఉంటుంది. కానీ జిల్లాలోని నాలుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇతర కాలేజీ ల అధ్యాపకులను సిఎస్ లు గా నియమించారు. నిబంధనలను అతిక్రమించి పరీక్షల నిర్వహణకు సంబంధించిన నియామకాలను చేపట్టడం వల్ల అవకతవకలకు ఆస్కారం ఏర్పడుతుందని, పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉన్నదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి ఇంటర్ పరీక్షల నిర్వహణ విడుదల కేటాయింపులో ఎలాంటి అవకతవకలు జరగకుండా నిబంధన ప్రకారం పరీక్షల నిర్వహణ వీధులను కేటాయించాలని పలువురు ఉద్యోగులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**అర్హత ఉన్న అనుభవం లేని కారణంగా సిఎస్ విధులు కేటాయించలేదు**

**బి నారాయణ ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, జగిత్యాల జిల్లా**



ప్రభుత్వ నిబంధనల ప్రకారం పుట్టిన తేదీ వయస్సు పరంగా సీనియార్టీ ఉన్నప్పటికీ ఇప్పటివరకు పరిక్షాల విధులు నిర్వహించని కారణంగా అర్హత ఉన్నప్పటికీ సి ఎస్, చీఫ్ సూపరింటెంట్ విధులను కేటాయించలేదని, వారిని డి ఓ, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లుగా విధులు కేటాయించామని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో విధుల కేటాయింపులలో ప్రభుత్వ నిబంధన మేరకే విధులు కేటాయించమని ఎలాంటి ఆవక తవకాలకు పాల్పడలేదని పేర్కొన్నారు.

# గురుకుల విద్యాలయం సందర్శించిన డీసీపీ

***పాలకుర్తి, మార్చి3 ప్రభాతవార్త :***

వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సోమవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పాలకుర్తి ఎగ్జామ్ సెంటర్‌ను సందర్శించారు. ప్రిన్సిపాల్ తో ఎగ్జామ్ కు సంబంధించి భద్రతాపరమైన చర్యలు అన్ని తీసుకోవాలని సూచనలు చేశారు. అక్కడి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్నా భోజనం చేసి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి, పాలకుర్తి ఎస్ఐ పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# చారిత్రాత్మక తీర్పు

**కరీంనగర్, ప్రభాతవార్త;**

కరీంనగర్ నిజామాబాద్ఆదిలాబాద్మెదక్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్యను గెలిపించి ఉపాధ్యాయులు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపట్ల నమ్మకంతోనే ఈ తీర్పు వెలువడిందన్నారు. ఈ తీర్పు టీచర్లకు, మోదీకే అంకితమన్నారు. టీచర్ ఎమ్మెల్సీగా భారీ విజయం సాధించి గెలుపు పత్రాన్ని అందుకున్న మల్క కొమరయ్యను అభినందించేందుకు సోమవారం కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం వద్దకు వచ్చిన బండి సంజయ్ ఈ సందర్భంగా మల్క కొమరయ్య, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావులతో కలిసి మీడియాతో మాట్లాడారు. చారిత్రాత్మక తీర్పునిచ్చిన ఉపాధ్యాయులందరికీ వందనాలన్నారు. ఇది మామూలు విజయం కాదు, 5 వేల 900 ఓట్ల తేడాతో మల్క కొమరయ్య భారీ విజయం సాధించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపట్ల నమ్మకం, భరోసా ఉంది. దేశవ్యాప్తంగా మేధావి వర్గమంతా మోదీపట్ల నమ్మకంతో ఉన్నారు. ఇటీవల బడ్జెట్ లో ఉద్యోగులకు రూ.12.75 లక్షల దాకా పన్ను మినహాయింపు ఇవ్వడంపట్ల తీర్పు ఇచ్చారు. ఈ తీర్పుతో బీజేపీ కార్యకర్తల్లో ధైర్యం వచ్చింది. ఆనాడు కేసీఆర్ మూర్ఖత్వపు పాలనకు వ్యతిరేకంగా ఆనాడు టీచర్ ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డిని గెలిపించారు. 317 జీవోపై బీజేపీ కార్యకర్తలు చేసిన పోరాటాలు, లాఠీఛార్జ్ గుర్తుంచుకుని ఈనాడు మల్క కొమరయ్యను గెలిపించారు. తపస్ అంటే చిన్న సంస్థ అని హేళన చేసిన వారందరి చెంప చెళ్లుమన్పించేలా ఈరోజు తీర్పు ఇచ్చారు. బీజేపీ కార్యకర్తల, నాయకుల కష్టం ఫలించింది. వారి పూర్తి సమయాన్ని కొమరయ్య విజయం కోసం క్రుషి చేశారు. టీచర్ల సమస్యలపై పోరాడే సత్తా బీజేపీకి, కొమరయ్యకే ఉందని భావించి ఈ భారీ విజయం అందించారు. ఈ విజయం ఉపాధ్యాయులకే అంకితం. మోదీకే అంకితం చేస్తున్నాం. దురద్రుష్టమేమిటంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ ఉందని తెలిసి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీ అభ్యర్థి కొమరయ్యను ఓడించాలని కుట్రలు చేశారు. ప్రత్యర్థులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించారు. బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేసినా వారి ఆటలను ఉపాధ్యాయులను సాగదీయలేదు. కిషన్ రెడ్డి నాయకత్వంలో ఇది మూడో విజయం. ఆయన ఆధ్వర్యంలో 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు గెలిచాం. ఈరోజు టీచర్ ఎమ్మెల్సీ గెలిచాం. రేపో ఎల్లుండో ప్రకటించబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో కూడా బీజేపీ విజయం సాధిస్తుందనే నమ్మకం మాకుంది. రాబోయే రోజుల్లో రామరాజ్యం వస్తుందనడానికి ఈ ఫలితాలే నిదర్శనం. మేమే ప్రధాన ప్రతిపక్షమని విర్రవీగుతున్న బీఆర్ఎస్ కు చెంప చెళ్లుమనేలా తీర్పు ఇచ్చారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు హ్యాట్సాఫ్... టీచర్ల సమస్యలపై పోరాడాల్సిన ఉపాధ్యాయ సంఘాలు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న తరుణంలో... తపస్ మాత్రమే టీచర్ల సమస్యలపై పోరాడుతోంది. ఇది గమనించి మద్దతు తెలిపిన ఉపాధ్యాయులకు వందనాలు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను కోరేదొక్కటే. జాతీయవాదంతో ముందుకు సాగుతున్న తపస్ సంఘంలో టీచర్లంతా చేరాలని కోరుతున్నా. బీసీ కులగణన పేరుతో ఒక వర్గానికే కొమ్ము కాస్తోంది. ఒక వర్గం ఓట్ల కోసం ఆ వర్గ అభ్యర్థిని ఉపసంహరించేలా చేసి మైనారిటీలందరినీ ఏకం చేసి బీజేపీ అభ్యర్థిని ఓడించాలని కాంగ్రెస్ కుట్ర చేసింది. అయినప్పటికీ టీచర్లు సరైన గుణపాఠం చెప్పారు. భారీగా చెల్లని ఓట్లు పోలవడం దురద్రుష్టకరం. దీనివల్ల సమాజంలో తప్పుడు సంకేతాలు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత మేధావి వర్గంపై ఉందన్నారు. అనంతరం మల్క కొమరయ్య మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తలు క్రుషి, తపస్ సహకారంవల్లే నేను ఎమ్మెల్సీగా గెలిచాను. నాపై నమ్మకం ఉంచి ఓటేసిన ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు. 317 జీవోసహా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే నా ముందున్న ప్రధాన ఎజెండా. నా గెలుపుకు సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తోపాటు నాయకులందరికీ కృతజ్ఞతలు ఆయన తెలియజేశారు...

## 15 పతకాలతో మన కోరుట్ల
# ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ 9 విద్యార్థులు

**కోరుట్ల, ప్రభాతవార్త:**



ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, గోజు ర్యూ కరాటే అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం 2వ తేదిన కరీంనగర్ లో రంగనేని గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మాజీ స్పీకర్ డి.శ్రీపాదరావు మెమోరియల్ తెలంగాణ స్టేట్ ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలను కరీంనగర్ జిల్లా చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో కటా కుమ్మితే క్యాటగిరిలో ఒక్కొక్క క్యాటగిరిలో ఒక్కో ఏజ్ వెయిట్ క్యాటగిరి లో హోరా హోరీ పోటీల్లో పలు జిల్లాలతో, రాష్ట్రాలతో పోటీ పడి మన కోరుట్ల ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు వివిధ ఏజ్ మరియు వెయిట్ కేటగిరీ లో అత్యున్నత ప్రతిపా చూపి మొత్తం 15 పతకాలు సాధించి మన కోరుట్ల కి వన్నె తెచ్చారు. కోరుట్ల ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు కట, కుమ్మితె విభాగంలో షణ్ముఖ తేజ కట, కుమ్మిటే విభాగంలో ఒక బంగారు పతకం, హరిణి కట, కుమ్మిటే విభాగంలో ఒక బంగారు పతకం కాంస్య పతకం, మహాశ్రీ కటా, కుమ్మిటే విభాగంలో ఒక బంగారు పతకం వెండి పతకం, నిశాంత్ కటా, కుమ్మిటే విభాగంలో ఒక బంగారు పతకం కాంస్య పతకం, జోష్న కటా, కుమ్మిటే విభాగంలో ఒక వెండి పతకం కాంస్యపతకం జునేర కటా, కుమ్మిటే విభాగంలో రెండు కాంస్య పతకాలు , విశ్వనాథ్ కటా, కుమ్మిటే విభాగంలో రెండు కాంస్య పతకాలు, సాహెబ్ కటా, కుమ్మిటె విభాగంలో ఒక కాంస్య పతకం, రూక్ష కటా, కుమ్మిటే విభాగంలో ఒక కాంస్య పతకంతో మొత్తం 15 పతకాలు సాధించి కోరుట్లకి వన్నె తెచ్చారు. ఈ పత కాలను టోర్నమెంట్ ఆర్గనైజర్ తెలంగాణ చీఫ్ కే వసంత్ కుమార్, వేణుగోపాల్, సెన్సాయి సంపత్, సెన్సాయ్ మొండయ్య గారు చేతుల మీదుగా అందుకున్నారు ఈ పతకాలు సాధించి నందుకు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు తదితరులు కోచ్ అల్లే రమేష్ గారిని అభినందించారు.

# సి ప్రభాకర్ గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలో స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయాన్ని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ సోమవారం రోజు సంద ర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాల యంలో ఉచితంగా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లో డీఎస్సీ పరీక్షలకు చదువుకుంటూ ప్రిపేర్ అవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఎక్కువ శాతం మహిళలు ఈ పోటీ పరీక్షలలో ఉన్నారని వారికి తన వంతు సహాయంగా పుస్తకాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గత గ్రూపు ఇతర ఎంట్రన్స్ పరీక్షలలో పోటీపడి 18 మంది ఈ గ్రంథాలయంలో చదివి ఉద్యోగాలు సాధించారని అలాగే మీరు కూడా ధైర్యంగా మంచి ఆలోచనతో చదువుకొని ముందుకు రావాలని సూచించారు. గ్రంథాలయంలో ఉన్నటువంటి అన్ని రకాల పుస్తకాలు. దినపత్రికలు, వారపత్రికలు, విజ్ఞాన సోపాలు అనేక రకాలైనటువంటి పుస్తకాలను పరిశీలించారు. ఉచితంగా విద్యార్థులకు సేవలం దిస్తున్న సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయ కమిటీని అభినందించారు. అనంతరం గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ



అధ్యక్షులు చెన్న విశ్వనాథం, అధ్యక్షులు రాస భూమయ్య, ఉపాధ్యక్షులు సుతారి రాములు, ప్రధాన కార్యదర్శి రాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం ఎం రాధా, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత రాజకీయాలు చేయడం సరికాదు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**



ప్రజలందరినీ సమానంగా చూడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వర్గ ఓట్ల కోసం చేస్తున్న మత రాజకీయాలు చేయడం సరికాదని మాజీ కౌన్సిలర్ పెండింగ్ గణేష్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రంజాన్ సమయంలో ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు పని వేళల్లో వెసులుబాటు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంమరొక విచిత్ర నిర్ణయాన్ని తీసుకుందన్నారు.. ముస్లిం విద్యార్థుల కోసం పరీక్ష సమయాన్ని సైతం మార్చి వేస్తూ మధ్యాహ్న భోజన సమయంలో పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించడం అత్యంత దౌర్భాగ్యకరమైన నిర్ణయమన్నారు. అయ్యప్ప మాలను ధరించిన విద్యార్థులను పాఠశాలల్లోకి అనుమతించని యాజమాన్యాలను కనీసం ప్రశ్నించే ధైర్యం లేని కాంగ్రెస్ ప్రభుత్వానికి కొంతమందిని మెప్పించి తద్వారా గుంప గత్తుగా ఆ వర్గ ఓట్లను పొందడం కోసం పరీక్ష సమయాలను సైతం మార్చడం లౌకిక ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధమన్నారు.

## ఆర్థిక సాయం అందించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

**కథలాపూర్ ప్రభాతవార్త:**

కథలాపూర్ మండలం పోతారం గ్రామములో గొళ్ళెం హన్మక్క కు చెందిన గుడిసె సోమవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోవడంతో ఒక్క లక్ష రూపాయలు ఆర్థిక నష్టం వాటిల్లింది దీంతో తన వంతుగా మాజీ ఎంపీటీసీ కథలాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చెర్ పర్సన్ ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు



# పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**



కోరుట్ల పట్టణానికి చెందిన బొజ్జ నరసయ్య అనే వ్యక్తి తన ఫోన్ ను గత జనవరి నెలలో కోరుట్లలోని నంది చౌరస్తా సమీపంలో పోగొట్టుకున్నాడు. ఫోన్ పోగొట్టుకోగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కోరుట్ల పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి అట్టి ఫోన్ ను గుర్తించి సోమవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎస్సై శ్రీ. శ్రీకాంత్ మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్న దొంగతనానికి గురైన ఫోన్ వివరాలను సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు నమోదు చేస్తే మొబైల్ ఫోను పొందే అవకాశం ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్లు, అనుమానిత వస్తువులు ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలన్నారు.

# కోలాటంలో ప్రథమ బహుమతి

**మధిర మార్చి 3 ప్రభాతవార్త:**

ఖమ్మం లో ఆదివారం జరిగిన కరుణగిరి మేరీ మాత ఉత్సవాల్లో భాగంగా కోలాటాల పోటీలు జరిగినాయి .ఈ కోలాటం పోటీల్లో 25 టీములు పాల్గొనగా అందులో మధిర విచారణలోని మాటూరుపేట ఆర్ సి ఎం చర్చి వేళ్లంగిని మాత బృందం మొదటి బహుమతి రూ. 10 ,116లు గెలుపొందింది. ఈ కోలాటం ముత్తమాల వెంకటేశ్వర్లు ఈటీం కి లీడర్ గా వ్యవహరించారు.

# కోరుట్ల వార్త



# సైన్స్ ఫెయిర్ తో పిల్లల్లో వైజ్ఞానిక ఆలోచనలు మెరుగుపడతాయి

## -వైస్ చైర్మన్ తరుపున ఆర్థిక సాయం అందిస్తున్న భర్త హరిప్రసాద్

**కథలాపూర్ (మార్చి 3 ప్రభాతవార్త )**



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పోతారం లో సైన్స్ ఫెయిర సోమవారం ఘనంగా నిర్వహించారు పాఠశాలలో 40కి పైగా ప్రాజెక్ట్ లు విద్యార్థులు ప్రదర్శించారు ఈ కార్యక్రమం లో కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ వైస్ ఛైర్ పర్సన్ శ్రీమతి పులి శిరీష హరిప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ వల్ల చిన్న ప్పటి నుండే పిల్లల్లో వైజ్ఞానిక ఆలోచనలు పెంపొందించబడతాయని మంచి కార్యక్రమం నిర్వహించి నందుకు పాఠశాల సిబ్బందిని అభినందించారు, ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు కిషన్ రావు, జడ్పీ హెచ్ఎస్, పోతారం ప్రధానో పాధ్యాయులు నరహరి, ఏపిసి ఛైర్మన్ లావణ్య పిల్లలను అభినం దించారు. విఓఏ తిరుమల ,ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశాలి మహాసభను విజయవంతం చేయండి

**ప్రభాతవార్త ఎలిగేడు:**



మార్చి 9న హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో 17వ అఖిలభారత పద్మశాలి సంఘం ఎనిమిదవ తెలంగాణ ప్రాంత పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం పెద్దపెల్లి జిల్లా హడాక్ కమిటీ చైర్మన్ వల్స నీలయ్య తెలిపారు సోమవారం ఎలిగేడులో మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలీల సమస్యల పరిష్కారం కోసం రాజకీయంగా సామాజిక ప్రతినిధులతో ముఖాముఖి చర్చ చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం భవిష్యత్తులో తీసుకునే అంశాలను చర్చించడం జరుగుతుందన్నారు పద్మశాలి బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మామిడాల రమేష్ బూర్ల సత్యం పురండ్ల కుమార్ గూడెం వీరేశం కుసుమ వెంకటేశం వెంగల్దాస్ రాజమోళి వర్ష శ్రీనివాస్ రాజేశం కోడూరి కైలాసం ఆంజనేయులు తో పాటు కుల బంధువులు పాల్గొన్నారు

# ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు, వకీలు కాసుగంటి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కాసుగంటి కుటుంబం మరియు జస్టిస్ పుల్ల కార్తిక్ నగదు పురస్కారాలను ప్రకటించిన కాసుగంటి లక్ష్మణ్ కుమార్ ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించి శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పేరు తేవాలని

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు, వకీలు కాసుగంటి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులను కోరారు. సోమవారం మధ్యాహ్నం 1230 గంటల ప్రాంతంలో శ్రీ కాసుగంటి నారాయణరావు బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపాల్ డా. దాసరి నాగభూషణం ఆధ్వర్యంలో పరీక్షలపై అవగాహన పేరిట జరిగిన కార్యక్రమంలో కాసుగంటి లక్ష్మణ్ కుమార్ తో పాటు కాసుగంటి నారాయణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ అశోక్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆడెపు శ్రీనివాస్, అధ్యాపక బృందం సాయి మధుకర్, లెఫ్టినెంట్ రాజు, గోవర్ధన్ తో పాటుగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు, జర్నలిస్ట్ సిరిసిల్ల శ్రీనివాస్ మరియు పలువురు జూనియర్ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రానున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సైన్స్ మరియు ఆర్ట్స్ విద్యార్థులకు కాసుగంటి కుటుంబం తరఫున మరియు జస్టిస్ పుల్లా కార్తీక్ ప్రకటించిన మేరకు విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందిస్తామని కాసుగంటి లక్ష్మణ్ కుమార్ ప్రకటించారు.

# దుబ్బ రాజన్న ఆదాయం 59.93 లక్షలు

సారంగాపూర్ ప్రభాత వార్త :

మండలం లో ని పెంబట్ల కోనాపూర్ గ్రామ దుబ్బ రాజేశ్వర దేవస్థానము నందు మహా శివరాత్రి జాతర 2025 ముగింపు సందర్భంగా సోమవారం ఏకాదశ రుద్రాభిషేకము దేవాలయం నందు ఘనంగా నిర్వహించారు . అనంతరం దేవాలయ జాతర హుండీ లెక్కింపు నిర్వహించారు. దుబ్బరాజేశ్వరస్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి జాతర సందర్భంగా టికెట్ల ద్వారా .. 29,47,869=00 హుండీ ద్వారా.. 22,56,619=00 వేలంల ద్వారా .. 7,89,500=00 మొత్తము. ...59, 93,988=00 .. ఆదాయము సమకూరినట్లు అధికారులు వెల్లడించారు 27 గ్రాముల 27 మిల్లి గ్రాములు మిశ్రమ బంగారము మరియు 9 కిలోల 340 గ్రాముల మిశ్రమ వెండి మాత్రమే వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు . ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహా కమిషనర్ నాయిని సుప్రియ, దేవాదాయ శాఖ జగిత్యాల డివి జన్ ఇన్స్పెక్టర్ రాజమోళి ,ఆలయ కార్య నిర్వహణాధికారి వి. అనూష, వ్యవస్థపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య,ఎస్సై ధత్తాద్రి, నాయకులు బొడ్డుపల్లి రాజన్న, కోల శ్రీనివాస్, తోడేటి గోపాల కిషన్, చిందం శ్రీనివాస్, మాజీ ధర్మ కర్తలు కొండ్ర రామచంద్ర రెడ్డి,ఫంగ కిష్టయ్య,రంగు శంకర్,వాసం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



# పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేయాలి

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ మండలం మూటపెల్లి గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న రాయికల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ మరియు మండల పట్టణ కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి . వీరి ఆధ్వర్యంలో మూటపెల్లి గ్రామ బీఆర్ఎస్ సమన్వయ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.గ్రామ శాఖ సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా అలుపట్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా అరుగుల దామోదర్, పూదరి వేణు, ప్రధాన కార్యదర్శిగా సండ అంజయ్య మరియు యువజన విభాగం అధ్యక్షుడిగా గుమ్మల నాగరాజు, ఉపాధ్యక్షులుగా బెక్కం రాజేష్, సురకంటి రాజేశ్వర్ రేడ్డి, ప్రధాన కార్యదర్శిగా తొగరి లక్ష్మీ నర్సయ్య నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేయాలి ,రానున్న స్థానిక సంస్థల ఎలక్షలల్లో మన పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పని చేయాలని , కష్టపడే కార్యకర్తలకు పార్టీ అండగా వుంటుందని రానున్న భవిష్యత్ లో పార్టీ అధికారంలోకి రావడం కాయమని వారు అన్నారు.ఈ కార్యక్రమలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కొల్లూరి వేణు, కంటే గంగారం, నాయకులు ప్రశాంత్ రావు,పవన్ ,ఆరె బుచ్చన్న, నాగరాజు, సురేష్ , గుండ నాగరాజు, క్రిష్ణ, షకిల్, రాజేష్, అజయ్, వంశీ, రఘు , మోక్సద్, వినిత్ తదితరులు పాల్గొన్నారు...

# శివ ఓం ట్రస్టు సభ్యులను సత్కరించిన ఆలయ చైర్మెన్

ప్రభాత వార్త సారంగాపూర్ :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు భక్తులకు ఉచితంగా నీరు మజ్జిగ పంపిణీ చేసి భక్తులకు సేవలందించిన శివ ఓం ట్రస్టు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులను సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు. ఆలయ చైర్మన్ పోరండ్ల శంకరయ్య, సభ్యులు శాలువాలతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామివారి చిత్రపటాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా అలయ చైర్మన్ మాట్లాడుతూ ట్రస్టు అధ్వర్యంలో ఇంకా మునుముందు ఎన్నో సేవా కార్యక్రమాలు ఇలాంటి ఆలయాల జాతరాలలో పాల్గొని భక్తులకు సేవలు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ట్రస్టు సభ్యులు ఆలయ చైర్మన్ శంకరయ్య ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివ ఓం ట్రస్టు స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ గర్వాందుల రమేష్, కమిటీ సభ్యులు గొల్లపల్లి శ్రీకాంత్, గొడిసెల రమేష్, మల్యాల సతీష్ కుమార్, సి రికొండ చంద్రయ్య, ఎల్ల పోషన్న, తిరుపెల్లి లచ్చయ్య, బొమ్మెన భాస్కర్, మోకెనపెల్లి తిరుపతి, జిల్లా జయశ్రీ, పల్లపు సుజాత, మీసాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## దళితులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

**-డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమేశ్వర్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఈనెల 10 11 12 న వేములవాడ లో జరుగు దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సమావేశాలు విజయవంతం చేయాలని డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాళ్ల భూమేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో దళిత హక్కుల పోరాట సమితి వాల్ పోస్టర్ ను జిల్లా ముఖ్య నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా భూమేశ్వర్ మాట్లాడుతూ..స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచినప్పటికీ దళితులు నేటికీ ఆర్థిక స్వాతంత్రం సాధించలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి సంక్షేమ పథకాల అమలు చేయాలని అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ ను పటిష్టం చేయాలని దళిత బంధు కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు మొనుగూరి హనుమంత్,జిల్లా సహాయ కార్యదర్శి రామిల్ల రాంబాబు,ఎండి ముక్కురం,శనిగర ప్రవీణ్, సిరికొండ చిన్న నరసయ్య, నాగరాజు,మాదాసు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడకు దారి సుగమం చేయండి

**-దారి కోసం పంచాయతీ కార్యదర్శి ఎంపీడీవోకు దరఖాస్తు**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమెల మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ వార్డులోకి వెళ్లేదారిని మూగల నాగరాణి అనే వారు కాలనీ ప్రజలు వారి ఇళ్లలోకి వెళ్లకుండా సిమెంట్ బ్రిక్స్ తో గద్దెలు కట్టి దారిని ఆక్రమించుకున్నారని అంబేద్కర్ నగర్ వార్డు ప్రజలు సోమవారం రోజున స్థానిక పంచాయతీ కార్యదర్శి ఎంపీడీవోలకు ఫిర్యాదు చేశారు. ఇట్టి ఫిర్యాదులో తాము తమ ఇళ్లకు వెళ్లకుండా దారిని ఆక్రమించి లోనికి వెళ్లకుండా చేస్తున్నారని తమ వార్డులో వెళ్లేదారిలో ప్రభుత్వ ఔషధశాల, రేషన్ డీలర్ షాప్ లు ఉన్నవని వాహనాలు వెళ్లకుండా చేస్తున్నారని వార్డు ప్రజలను తమ ఇళ్లకు వెళ్లకుండా గోడలు కట్టి బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా వార్డులోకి సిసి రోడ్డు పోయడానికి వచ్చిన గుత్తేదారును రోడ్డు సగం వరకు మాదే అని చెప్పి సిసి రోడ్డు పోయకుండా కుటుంబ సభ్యులు అడ్డుకున్నారని సూచించారు. ఇట్టి అంబేద్కర్ నగర వార్డు సభ్యుల దారి సమస్యను పరిష్కరించి తమకు న్యాయం జరిగేలా దళిత కాలనీకి దారి సుగమమం చేయగలరని దరఖాస్తులో పేర్కొన్నారు. ఈ దరఖాస్తు ఇచ్చిన వారిలో వార్డు ప్రజలు డి.నరసయ్య ప్రభుదాస్, అఖిల్, చరణ్, అజయ్, రాకేష్ తదితరులు ఉన్నారు.

# ఈ నెల 25 ఎస్‌డిఎల్‌సిఇ అడ్మిషన్లకు చివరి తేదీ

**దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య బి.సురేష్ లాల్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం అందిస్తున్న డిగ్రీ, పీజీ, డిప్లమా కోర్సులు, లైబ్రరీ సైన్స్, మాస్టర్ ఆఫ్ జర్నలిజం హెచ్ఆర్ఎం, సైకాలజీ, డిప్లమా ఇన్ కంప్యూటర్స్, యోగ, యోగ, పీజీలో సైన్స్ కోర్సులు మార్చి 25 వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య డైరెక్టర్ బి.సురేష్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, పీజీ అడ్మిషన్లు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో కూడా చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. గోదావరిఖనిలోని సింగరేణి ఉద్యోగస్తులకు, ఎన్టిపిసి, ఆర్ఎఫ్‌సిఎల్, ఉద్యోగులకు మంచి అవకాశమని పేర్కొన్నారు. మిగతా వివరాలకు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 8341385000 సంప్రదించాలని, తెలిపారు. అలాగే మంచిర్యాల, లక్సెట్‌పేట్, శ్రీరాంపూర్, మందమర్రి, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని వారికి కూడా సువర్ణ అవకాశమని తెలిపారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే ఆయుధం

## మెట్ పల్లి డిఎస్పీ రాములు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:







సైబర్ నేరాలు అధికమవుతున్న తరుణంలో..సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే ఆయుధమని మెట్ పల్లి డిఎస్పీ రాములు అన్నారు.పట్టణంలోని జ్ఞానోదయ కళాశాలలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. కొత్త నెంబర్ల నుండి వచ్చే కాల్స్, లింక్స్,ఏ పి కె మెసేజ్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీస్ యూనిఫామ్ తో ఎవరైనా వీడియో కాల్ చేసి డిజిటల్ అరెస్ట్ అంటే స్పందించవద్దని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తీయని మాటల వలలో పడి వ్యక్తిగత విషయాలు, ఫోటోలు ఇవ్వవద్దని, సోషల్ మీడియా అకౌంట్స్ కు తప్పనిసరిగా లాక్ పెట్టుకోవాలని, ఎవరైనా వేధిస్తే వెంటనే పోలీసు వారిని సంప్రదించాలని అన్నారు.అలాగే మొబైల్ ఫోన్ కి ఆఫర్లు, డిస్కౌంట్లు పేరుతో వచ్చే లింక్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్, మెసేజ్ లకు, కొత్త నెంబర్ ల నుండి వచ్చే ఫైల్స్ డౌన్లోడ్ చేస్తే మీ మొబైల్ హ్యాక్ అయ్యే అవకాశం ఉన్నందున వాటిని నమ్మవద్దని, సైబర్ నేరగాళ్ళు ట్రాప్ చేయడానికి రకరకాలుగా బయటకు వస్తున్నారని, వాటి కట్టడికి అప్రమత్తత, అవగాహన ఆయుధమని డిఎస్పీ రాములు, సిఐ నిరంజన్ రెడ్డి లు తెలిపారు.జిల్లా సైబర్ క్రైం నుండి వచ్చిన సైబర్ క్రైం ఆర్ ఎస్ ఐ కృష్ణ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని, కస్టమర్ కేర్ నెంబర్లను గూగుల్ లో అస్సలు వెతుకవద్దని తెలిపారు. ఫేస్బుక్, వాట్సప్ ద్వారా వచ్చే వీడియో కాల్స్ కి దూరంగా ఉండాలి. లాటరీ ఆఫర్ లంటూ వచ్చే మెసేజ్లను నమ్మవద్దు. ఈ రిటర్న్స్ కమిషన్ బేస్డ్ సైట్లలో పెట్టుబడి పెట్టవద్దు. పాస్ వర్డ్, ఓటిపి, పిన్ లాంటి వివరాలను ఎవరికి షేర్ చేయవద్దు. పోలీస్ అధికారి పేరుతో మీ ఆధార్ గురించి అడిగితే చెప్పకూడదు. మీకు ఎవరైనా కాల్ చేసి, వారు పొరపాటున మీ యూపీఐ ఐడి కి డబ్బు పంపామని , వారు తమ డబ్బును తిరిగి ఇవ్వాలని కోరితే స్పందించవద్దు. ఇది కూడా ఒక స్కాం/ మోసం అని వివరించారు. ఫోన్లలో ఏ కొంత సమాచారం ఇచ్చిన అకౌంట్ లోని డబ్బు, మన వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలిస్తారన్నారు. కాబట్టి విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ, తమ కుటుంబీకులు, బంధువులు తెలిసిన వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్,ప్రిన్సిపాల్ సంతోష్,వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు, విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.




## డెకరేషన్ యూనియన్ అధ్యక్షునిగా రాజారాం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మెట్టుపల్లి డెకరేషన్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షా కార్యవర్గం ఎన్నిక సోమవారం ఏకగ్రీవంగా జరిగింది.డెకరేషన్ యూనియన్ నూతన అధ్యక్షులుగా ఊరే రాజారాం, ఉపాధ్యక్షులుగా ఎస్.కె సదక్, ప్రధాన కార్యదర్శిగా గుంటుక చిన్నయ్య ,కార్యదర్శి బారాడి శ్రావణ్, కోశాధికారిగా కట్టెకోలమహేందర్, ప్రచార కార్యదర్శిగా ఎనుగందుల విజయ్ మరియు కార్యవర్గ సభ్యులుగా గుండవేని ప్రణయ్, ఎస్ కే సలీం, ఎండి జాకీర్ ,మణిదీప్, నరేష్, మధు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన అధ్యక్ష కార్యవర్గాన్ని వారిని ఘనంగా శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు తమను ఏకగ్రీవంగా ఎన్నికలకు సహకరించిన కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు నూతన అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ సభ్యులకు ఎలాంటి సమస్యలను ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే తక్షణం పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

## మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించాలి

### -మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

పట్టణంలోని ఇళ్ల స్థలాలకు సంబంధించిన ఎల్ ఆర్ ఎస్ రుసుమును ఈనెల 31 లోగా చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. మెట్టుపల్లి మున్సిపల్ పరిధిలో 2020 సంవత్సరంలో రూ. 1000/ చెల్లించి ఎల్ఆర్ఎస్ కొరకు రిజిష్టర్ చేసుకున్న ప్లాట్లు యజమానులకు అనుమతి లేని లే అవుట్ల లోని ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకొనుటకు గాను తెలంగాణ ప్రభుత్వం 2025 మార్చి 31 వరకు సదవకాశాన్ని కల్పించినది. కావున అనుమతి లేని లే అవుట్లలో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి మిగతా కానీ, వాటిని కూడా సబ్ రిజిష్టర్ వారి కార్యాలయము నందు రిజిస్ట్రేషన్ తో పాటు, ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని, మార్చి 31వ తేది లోపల ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించే వారికి 25 శాతం రాయితీ కూడా ప్రకటించిందని కమిషనర్ తెలిపారు. కావున ఈ అవకాశం ప్రజలందరు సద్వినియోగం చేసుకోగలరని అన్నారు.

## మడలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్


చందుర్తి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మడలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో సోమవారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. ప్రభుత్వ విప్ కు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు, ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ చే లకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి నాయకులు దూది శ్రీనివాసరెడ్డి, ఇందూరి మధు, సంతపురి బాలు, వేణుగోపాల్ రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కాలువ పనులు పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాలి

చందుర్తి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా చందుర్తి లో ఆగిపోయిన 100 మీటర్ల కాలువ నిర్మాణం చేపట్టకపోవడంతో దాదాపుగా 60 మంది రైతులకు సాగు నీరు అందడం లేదని రైతు సంఘం మండల అధ్యక్షులు,మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య అన్నారు.సోమవారం ప్రజా వాణిలో ఆయన రైతు సంఘ నాయకుల తో కలసి డిప్యూటీ తహశీల్దార్ శ్రీ లత కు వినతి పత్రాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం కు చెందన మర్రి రాజ మల్లు అనే రైతు కు ప్రభుత్వం సరైన నష్ట పరిహారం ఇవ్వక పోవడంతో రైతు భూమిని ఇవ్వక పోవడంతో కాలువ నిర్మాణం ఆగిపోయియిందని అన్నారు.రైతు సరైన నష్ట పరిహారం చెల్లించి కాలువ నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరారు.వేసవి లో వరి పంటలు ఎండకుండా ప్రభుత్వం నీటిని అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో బత్తుల కమలాకర్, రైతులు మహేష్, తిరుపతి,మార్త గంగాధర్, రాజేష్ తదితరులు ఉన్నారు.

## ప్రతిభను సన్మానించిన మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో భాగంగా జగిత్యాల జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ . కాం. ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మంగిలపల్లి ప్రతిభను సోమవారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య నేతృత్వంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టీ.దేవన్న సమక్షంలో కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,ప్రతిభ చేసిన కృషి వల్ల కళాశాల పేరు, ప్రతిష్టలు పెరిగాయని అన్నారు. అందుకు ప్రతిభను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ప్రతిభ వివిధ రంగాలలో మంచి స్థానాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ మనోజ్ కుమార్ లతో పాటు లెక్చరర్లు గట్టయ్య, అంజయ్య శ్రీకాంత్, సత్తయ్య, బోధనేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ప్రభుత్వ బీసీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లో హెల్త్ క్యాంప్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త :

జిల్లా బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ రాజ మనోహర్ ఆధ్వర్యంలోరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ బిసి కాలేజ్ బాయ్స్ హాస్టల్ నందు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు సుమారు 95 మంది విద్యార్థులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇచ్చారు ప్రస్తుత పరిస్థితులలో హాస్టల్లో విద్యార్థుల్లో ఎక్కువ శాతం దురద మరియు గొంతు సమస్యలు ఉన్నాయని వాటికి తగిన టాబ్లెట్స్ వాడుతూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వేములవాడ బిసి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కే లక్ష్మీనారాయణ మరియు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ విక్రమ్ సూపర్వైజర్ శోభరాణి ఆశ వర్కర్లు కవిత శ్యామల తదితర సిబ్బంది హాస్టల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి

ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే 16 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని అన్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచిం చారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షిం చుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు

## కాల్వ నీళ్లతో పంట పొలాలు పచ్చగున్నాయన్న కాంగ్రెస్ నాయకులు

**బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, కేటీఆర్ సేన అధ్యక్షుడు మెంగని మనోహర్**

**ముస్తాబాద్ మార్చి03, ప్రభాతవార్త:** పట్టణంలోని మానేరు కెనాల్ పారకం,19, 20, 20/1 నెంబర్ డిస్టిబ్యూటర్ ల దగ్గర మానేరు కాల్వపారకం రైతులు కాళీ కాల్వలో నిరసన తెలియజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆదివారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు రైతులు ఎవరు లేని సమయంలో మిట్ట మధ్యాహ్నం వచ్చి పొలాల దగ్గర ఫోటోలు దిగి, మొన్నటి రోజు ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయానికి వెళ్లి నీళ్ల కోసం అడిగిన రైతులను అవహేళన చేస్తూ మాట్లాడిన మాటలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే వారు చూసి పొలాలు బాగున్నాయన్న 19 డిస్టిబ్యూటర్ దగ్గరనే క్రింది మడి నీళ్లు లేక ఎండిపోతుంది. ముస్తాబాద్ పట్టణంలో కెనాల్ పారకం కింద ఉన్న భూములకు 30 శాతం వరకే నీళ్లు అందుతున్నాయని, ఇంకా 70 శాతం పొలాలకు సక్రమంగా నీళ్లు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఇకనైనా కాంగ్రెస్ నాయకులు రైతులపై అబద్ధాలు, అసత్య ప్రచారాలు చేయడం జంజేసి, బాధ్యత కలిగిన ప్రభుత్వ పార్టీగా రోడ్డుకెక్కకుండా అవగాహనతో మెదులుకోవాలని రోడ్డెక్కి మరొక్కసారి రైతులపై అసత్య ప్రచారం చేసి, రైతులను అవహేళన చేస్తే, హేయమైన మాటలు మాట్లాడితే రానున్న రోజులలో ప్రజా క్షేత్రంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చివరి ఆయకట్టు వరకు నీటినందిస్తానని గతంలో చెప్పారని వారు సక్రమంగా నీళ్లు ఇవ్వకుండా ఇచ్చిన మాటను తప్పారని అన్నారు. ఇకనైనా మాటలు కాకుండా నీళ్లు ఇచ్చి



పంటపొలాలను ఎండకుండా చూడాలని ఈ కాల్వ ద్వారా ఈరసముద్రం దాకా నీటిని విడవాలని లేని పక్షంలో రైతులము ఉద్యమించైనా మా పంట పొలాలు రక్షించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెనాల్ పారకం రైతులు బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, కేటీఆర్ సేన అధ్యక్షుడు మెంగని మనోహర్, మిడిదొడ్డి బాలరాజు, చెవుల బాలేల్లు, సుంచు దేవయ్య, ఎడ్ల రాజు, జంగం శంకరయ్య, సుంచు రాజు, చింతల ఎల్లయ్య, చింతల రాజు, పెద్దులు, ఎల్లయ్య, లోకం శీను, పర్శరాములు, బండారి శ్రీను, సాకలి చంద్రం, చంద్రయ్య, ఎల్లం, ఎడ్ల రాజయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఏఎస్పి శేషాద్రిని రెడ్డి

**తంగళ్ళపల్లి,మార్చి 3,ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ను ఏఎస్పి శేషాద్రి రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.స్టేషన్ లో ఉన్న రికార్డులను పరిశీ లించి పీఎస్ పరిధిలో నమోదు అయిన కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు .స్టేషన్ పరిధిలో జరుగు తున్న దొంగతనాలు,గంజాయి స్మగ్లింగ్, రేషన్ బియ్యం,ఇసుక అక్రమ రవాణా,ఇతర కేసుల గురించి ఆరా తీశారు.వీటి నిర్మూలన కోసం ఎస్ఐ రామ్మోహన్,సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే రంజాన్ పండుగ సందర్భంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గస్తి పెంచాలని పేర్కొన్నారు..

## కాలువ ప్రారంభం కోసం రైతుల నిరహార దీక్ష

**తంగళ్ళపల్లి,మార్చి 3,ప్రభాతవార్త:**



రంగనాయక సాగర్ నుండి వచ్చే ప్యాకేజీ నెంబర్ 11/6 కాల్వ ప్రారంభం కోసం పెద్ద లింగాపూర్, నర్సింహులపల్లి, రామోజీపేట, బాలమల్లు పల్లె,ఎడ్లోని కుంట,చిక్కుడువానిపల్లి గ్రామాల రైతులు సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలువ పనులను త్వరితగతిన ప్రారంభించాలని రైతులు పేర్కొన్నారు.ప్రభుత్వ పాలకులు,అధికారులు స్పందించి కాల్వపానులను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో వాణినికేతన్ విద్యార్థులు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ ఓపెన్ కరాటే పోటీలలో వాణినికేతన్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి సందర్భంగా కరీంనగర్ లోని రంగినేని గార్డెన్స్ లో పోటీలు జరిగాయి. పోటీలలో మండల కేంద్రంలోని వాణినికేతన్ పాఠశాలకు చెందిన చెలిమిల్ల రక్షిత, ఏనుగుల సుశాంత్, చొప్పరి విగ్నేష్,



సుధగోని పెద్దోళ్ల గణేష్ లు బంగారు పతకం సాధించారు. సావన పెల్లి ప్రహల్య సిల్వర్, చొప్పరి హర్షిత, నల్గొండ అక్షరలు కాంస్య పతకాలు అందు కున్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కరస్పాం డెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి అభినం దించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనిధి, కరాటే మాస్టర్ శరత్ లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొ న్నారు.

# సిరిసిల్ల వార్త



## ప్రమాదకర కాలువ కట్టపై సిసి రోడ్డు నిలుపుదల చేయాలి

**- రైతు దేవరాములు,మీసా శంకర్**

**ముస్తాబాద్, ప్రభాతవార్త:**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని మానేరు కాలువపై అశాస్త్రీయంగా అనాలోచితంగా ప్రమాద ప్రదేశంలో నిర్మిస్తున్న సిసి రోడ్డును నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి లో ఆ ప్రాంత రైతులు, గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.మండల కేంద్రంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి పోతుగల్ మెయిన్ రోడ్డు వరకు మానేరు కాలవపై దాదాపు 66 ఫీట్ల వెడల్పు కలిగి ఉన్న కాల్వపై సీసీ రోడ్డు వేస్తే తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుని ప్రయాణికులు చనిపోతారని అర్జీలో తెలిపారు. పంచాయతీరాజ్ ఏఈ,డిఈఈ అలాగే ఇరిగేషన్ ఏఈ ,డిఈఈ విన్నవించుకున్నామని, కాలువపై ప్రమాదం చోటు చేసుకోకుండా ముందస్తుగా ఇనుప కంచెలు ఏర్పాటుచేసి అధికారుల సూచనల మేరకు ప్రభుత్వ అనుమతులతో సిసి రోడ్డు వెయ్యాలి తప్ప ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టకుండా సీసీ రోడ్డు నిర్మిస్తే అట్టి సిసి రోడ్డు నిర్మాణం ప్రజాధనాన్ని దుర్వినియోగం అవుతుందని అర్జీలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు దేవరాములు మీస శంకర్ రాజలింగం సంతోష్ శ్రీనివాస్ నరసయ్య కృష్ణ ప్రసాద్ సుదర్శన్ తదితరు ఉన్నారు

## అంగన్వాడీలో పిల్లలను శ్రద్ధగా చూసుకోవాలి -డి డబ్ల్యుఓ లక్ష్మిరాజం

**తంగళ్ళపల్లి మార్చి 3 ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండల పరిధిలోని అంగన్వాడీ సెంటర్ల అయాలకు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి డి డబ్ల్యుఓ లక్ష్మిరా రాజం,సిడిపిఓ ఉమారాణి,సెక్టార్ సూపర్వైజర్లు సుస్మిత,నిర్మలదేవి అంగన్వాడీ హెల్పర్స్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డిడబ్ల్యు ఓ లక్ష్మీరాజం మాట్లాడుతూ సెక్టార్ పరిధిలోగల ఆయమ్మలు సమయపాలన పాటించాలన్నారు.అంగన్వాడీని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు.పిల్లలని శ్రద్ధగా చూసుకోవాలని,గర్భిణీ బాలింత లకి రుచి కరంగా వంట వండి భోజనం పెట్టాలన్నారు.పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలన్నారు.అంగన్వాడీ టీచర్,ఆయా ప్రమోషన్ లో రిక్రూట్మెంట్ లో ఎలాంటి ప్రలోభాలకు లొంగ వద్దని పేర్కొన్నారు.

## సాగు నీటి కోసం రైతుల నిరాహార దీక్ష

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



రంగనాయక సాగర్ నుండి ఏర్పాటు చేసిన కాలువ ద్వారా సాగు నీరు అందించాలని రైతులు సోమవారం నిరాహార చేపట్టారు. అసంపూర్తిగా ఉన్న 11/6 కాలువ పనులు పూర్తి చేసి వెంటనే దాని ద్వారా సాగు నీరు అందిస్తే వేసిన పంటలు ఎండి పోకుండా కాపాడుకుంటామని దీక్షలో రైతులు పేర్కొన్నారు.పెద్దలింగాపూర్, రామోజీ పేట, నర్సింహుల పల్లి, బాలమల్లు పల్లె,చిక్కుడోనిపల్లె రైతులకు మేలు జరుగుతుందని రైతులు తెలిపారు . దీక్షా కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కాట్నపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



రెండేళ్ల అధికారంలోకి ఉండి ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిన కేసీఆర్పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికా రులు, స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ముగ్గు పోసి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పేద లకు, బడుగు వర్గాల ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని గత ప్రభుత్వం ఒక్కరికి కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మడమ తిప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుం దన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ ఇండ్ల నిర్మాణాలకు మంజూరు చేయిస్తామని ఇండ్లు నిర్మించుకోవడానికి అవస రమైన అన్ని హంగులను సిద్ధం చేసుకోవాలని ఆయన లబ్దిదారులను కోరారు. జాప్యం లేకుండా ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలను దశలవారీగా చేపడుతున్నట్లు విజయరమణ రావు అన్నారు. కాంగ్రెస్ సర్కార్ లో పేద ప్రజల సొంతింటి కళ నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, దన్నాయక్ దామోదర్ రావు, దుగ్యాల సంతోష్ రావు, సతీష్ రావు, ఆనంద రావు, కల్వల శ్రీనివాస్, బిరుదు కృష్ణ, అబ్బయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల నాయకునికి ఘన సన్మానం

**ఎన్ఆర్ఐ పాలసీ ప్రకటిం చినందుకు ముఖ్యమంత్రి ,రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం,**

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని గుల్లకోటకు చెందిన గొల్లపల్లి సత్యం గౌడ్ ఇటీవల గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా , గుల్లకోట కల్లు మండువ (గీతా కార్మికుల సంక్షేమ సంఘ భవనం ఆవరణలో ఆత్మీయులు అభిమానులు గ్రామ ప్రజల సమక్షంలో గల్ఫ్ కార్మికుల గౌంతుక రాష్ట్ర అధ్యక్షులు గొల్లపల్లి సత్యం గౌడ్ కు ఘనంగా ఆత్మీయ సన్మాన మహోత్సవం జరిగింది, ఈ సందర్భంగా వలువురు ఆత్మీయులు, అభిమానులు గల్ఫ్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై, శాలువాలతో గల్ఫ్ కార్మికుల నాయకునికి ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొల్లపెల్లి సత్యం గౌడ్ మాట్లాడుతూ, గల్ఫ్ కార్మికులకు ఈ వేదిక అండగా ఉంటుందని రాష్ట్ర గల్ఫ్ కార్మికులు కరోనా సమయంలో లాక్డౌన్ కారణంగా దుబాయ్ లోని సోనాపూర్ లో ఇబ్బందులు పడుతున్న తెలుగు రాష్ట్రాల కార్మికులకు గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక అండగా నిలిచిందని ,చెట్ల కిందే జీవనం సాగిస్తున్న వారికి వేదిక జాతీయ అధ్యక్షులు కృష్ణ దోనికేని ఆద్వర్యంలో ఇండియన్ కన్సులేట్ సహకారంతో ఉండటానికి వసతి, నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందించడం జరిగిందని,ఈ సందర్భంగా గుర్తు చేశారు,గల్ఫ్ కార్మికులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చిన గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక అండగా ఉంటుందని వారు తెలిపారు. అదేవిధంగా నా మీద అభిమానంతో సన్మాన సభ ఏర్పాటు చేసిన మిత్రులకు ఆత్మీయులకు ప్రజలకు పేరుపేరునా



ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు, అనంతరం గల్ఫ్ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఎన్ ఆర్ ఐ పాలసీ లో భాగంగా 93 కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రేషియ ప్రకటించినందుకు గాను గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు,ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు , గల్ఫ్ కార్మికులు ఆత్మీయులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగించుకోవాలి

**-స్థానిక కోర్ట్ న్యాయమూర్తి శ్యాం ప్రసాద్**

ధర్మపురి ప్రభాతవార్త:



కొన్ని కేసుల విషయంలో రాజీ కుదుర్చుకోవడమే ఉత్తమమైన మార్గమని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి శ్యాం ప్రసాద్ సూచించారు. స్థానిక కోర్టులో పోలీస్ అధికారులు, న్యాయవాదులతో సోమవారం సమావేశాన్ని నిర్వహిం చారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 8న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు రాజీమార్గం కుదుర్చుకుంటే తమ సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఇది అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ రాంనర్సింహారెడ్డి, ధర్మపురి, వెల్గటూర్ ఎస్ఐలు ఉదయ్ కుమార్, ఉమాసాగర్ , బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రామడుగు రాజేష్, ప్రధాన కార్యదర్శి బందెల రమేష్, ట్రెజరర్ జాజుల రమేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 108 దరఖాస్తుల స్వీకరణ

**సందీప్ కుమార్ ఝా కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులకు పరికరాల అందజేత**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:





ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సూచించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణికి 108 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ స్వీకరించారు . ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. దివ్యాంగులకు ట్రై సైకిల్ అందజేయాలని దరఖాస్తు చేసుకోవడంతో కలెక్టర్ స్పందించి ఇద్దరికీ ట్రై సైకిళ్లను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు

## మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**- కేసుల విచారణ నివేదికలను పటిష్ఠంగా రూపొందించడంలో రైటర్ల పాత్ర కీలకం**

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



మారుతున్న టెక్నాలజీ అనుగుణంగా విధులు నిర్వహించాలని, కేసుల విచారణ నివేదికలను పటిష్టంగా రూపొందించడంలో రైటర్ల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర చేదనలో సాక్షదారాలు సేకరించడం,కేసుల విచారణ నివేదికలను పటిష్టంగా రూపొందించడం వల్ల నేర నిరూపణ జరిగి నిందితులకు శిక్షలు పడే విధంగా చేయవచ్చున్నారు.మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నూతన కానిస్టేబుళ్లు వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటు విధులు నిర్వర్తించాలన్నారు.జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు 15 రోజుల రైటర్ శిక్షణలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్త చట్టాలు,వివిధ నేరస్థలలు సందర్శించిన సమయంలో సాక్షాదారాలు ఏ విధముగా సేకరించాలి, శవ పంచనామా ఎలా చేయాలి, నేర స్థలంలో ఏ ఏ వస్తువులు స్వాధీన చేసుకోవాలి,నేర స్థలంలో ఏ ఏ విషయాలు గమనించాలి, సాక్షుల వాంగ్మూలం ఏవిధంగా నమోదు చేయాలో వివరించారు. ఫోరెన్సిక్ లైబరేటరికి ఎం ఎం పంపించాలి అనే అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఎస్పి వెంట ఇన్స్పెక్టర్ మధుకర్, సిబ్బంది ఉన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిసిన పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను సోమవారం కరీంనగర్ లోని వారి కార్యాలయంలో వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు.. రానున్న వేములవాడ మున్సిపల్ ఎన్నికల గూర్చి బండి సంజయ్‌తో చర్చించారు. బండి సంజయ్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకువెళ్లాలని సూచించారు. రాబోయే వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు సైనికుల పని చేయాలని అన్నారు.

## విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

సోమవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా రుచికరమైన వివిధ రకాల వంటలను వండి వడ్డించారు. ఈ సందర్భంగా విఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమ కుమార్ మాట్లాడుతూ ఆహారానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, మానవుల మనుగడకు ఆహారం ముఖ్యమని అన్నారు. ఆహారాన్ని వృధా చేయవద్దని, మంచి ఆహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మితమవుతుందని అన్నారు. అందరికి మంచి పోషకాహారం అందినప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందిన జాబితాలో చేరుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# భగవతిలో ఎక్స్ లేరియా వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:







కరీంనగర్ భగవతి పాఠశాలలో 202425 సంవత్సరానికి గాను వార్షిక దినోత్సవ వేడుకలు ఎక్స్ లేరియా పేరుతో ఎంతో ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మేయర్ వై. సునీల్ రావు హాజరయ్యారు. పాఠశాల చైర్మన్ బి. రమణ రావు ,కరెస్పాండెంట్ బి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థులచే నవదుర్గలుగా, నమో నమః శివాయ, బలగం, ఆర్మీ, మాయాబజార్ వంటి పలు కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యాఖ్యాతలుగా విద్యార్థులు కార్యక్రమాలను ఆద్యంతం ముందుకు నడిపించగా విద్యార్థులు ప్రదర్శించిన తీరు ఎంతో ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథి సునీల్ రావు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. పాఠశాల చైర్మన్ రమణ రావు మాట్లాడుతూ వార్షిక దినోత్సవ వేడుకల ద్వారా విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసే అవకాశం లభిస్తుందన్నారు వేదిక పట్ల విద్యార్థులకున్న భయాలు పోయే విధంగా చేస్తాయని, అంతే కాకుండా విద్యార్థులకు వారి జీవితాలలో తీపి జ్ఞాపకాలుగా మిగిలి పోతాయని తెలియ చేస్తూ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలతో పాటు కృతజ్ఞతలు తెలియచేశారు.

## వేసవిలో త్రాగు నీటికి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



రానున్న వేసవి కాలంలో గ్రామాల్లో, మండలాల్లో, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ లలో ఎలాంటి త్రాగు నీటి కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, దానికి సంబంధించిన ప్రణాళికలను అధికారులు సిద్ధం చేసుకోవాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బోర్లు చెడిపోయిన, మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే అలాంటి వాటిని గుర్తించి మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో కన్నా ఎండల తీవ్రత ఎక్కువగా వార్తల నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మానకొండూర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని ముంజంపల్లి, మానకొండూర్, గంగిపల్లి, వెల్ది, నిజాయితీ గూడెం జగ్గయ్యపల్లి, కెల్లెడు గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను సోమవారం ఆయా గ్రామాల కాంగ్రెస్ నేతలు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్

**-వృధాగా పోతున్న త్రాగునీరు**

**-పట్టించుకొని అధికారులు**

మానకొండూర్. ప్రభాతవార్త :



మానకొండూరు మండలంలోని లింగాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ తో త్రాగునీరు వృధాగా పోతున్న మిషన్ భగీరథ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల పరిధిలోని జగ్గయ్యపల్లి నుండి లింగాపూర్ కు వెళ్లే ప్రధాన రహదారి అయిన తోటకుంటపల్లి కి వెళ్లే రహదారి మధ్యలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ అవుతూ రహదారిపై త్రాగునీరు వృధాగా పోతుంది. పైప్ లైన్ లీకేజ్ కావడంతో తోటకుంటపల్లి, లింగాపూర్ గ్రామాలకు సరిగా నీరు అందడం లేదని, అంతేకాకుండా నీరంతా కలుషితం అవుతుందని ఆరోపించారు. సంబంధిత అధికారులకు గ్రామస్తులు పలుమార్లు తెలిపిన పట్టించుకోవడంలేదన్నారు. పైప్ లైన్ లీకేజ్ సమస్య 20 రోజుల కొనసాగుతున్న అధికారులు స్పందించడం లేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు త్రాగునీటిని అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నిజాయితీని చాటుకున్న పంచాయతీ సెక్రటరీ

**దొరికిన నగదు పోలీసుల చేతుల మీదుగా బాధితునికి అప్పగింత**

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

జిల్లాలోని రామడుగు మండలం గుండి గ్రామం పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న ఎస్ శ్రీనివాస్ సోమవారం విధులకు హాజరయ్యేందుకు వెళ్తుండగా రామడుగు గ్రామ శివారులోని కొత్తగా నిర్మించిన బ్రిడ్జి వద్ద యాభై వేల రూపాయల నగదు దొరికింది. ఈ విషయాన్నీ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి తెలిపాడు. విషయాన్నీఫోన్ ద్వారా పోలీసులకు తెలిపిన ఎమ్మెల్యే , బాధితులను కనిపెట్టి ఈ డబ్బును వారికి అందజేయవల్సిందిగా కోరారు. విషయాన్నీ తెలుసుకుని వెంటనే స్పందించిన పోలీసులు బాధితుడు సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన గంగు ఎల్లయ్య (55) గా గుర్తించారు. బాధితుడు గంగు ఎల్లయ్య తమ గ్రామంలో నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయానికి విగ్రహాల కొనుగోలుకై రామడుగు కు వస్తుండగా మార్గమధ్యలో డబ్బును పోగొట్టుకున్నాడని బాధితుడు పోలీసులకు తెలిపాడు. ఈ డబ్బును పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ నుండి తీసుకుని కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ. లక్ష్మీనారాయణ (శాంతి అండ్ భద్రతలు) చేతుల మీదుగా బాధితుడు గంగు ఎల్లయ్యకు అందజేశారు.



# కరీంనగర్ వార్త

## అచీవర్స్‌లో వార్షికోత్సవం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ కోతి రాంపూర్ లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాల వార్షికోత్సవం ఎక్సల్ టేర్ 25 ఓ కన్వెన్షన్ లో చాలా ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన వి .ప్రకాష్ రావు( అకాడమిక్ హెడ్ ఇన్ఫినిటీ లర్న్ ), కె .వేణుగోపాల్ రెడ్డి (ఫౌండర్ అండ్ సీఈవో వి4సి ఎడ్యుకేషన్ )పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్ .పల్లవి లు సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఎంతో ఉత్తేజ భరితంగా, ఆద్యంతం ఆసక్తికరంగా ఆహుతలందరి నిర్విరామ కరతాల ధ్వనుల మధ్య కొనసాగింది. కార్యక్రమంలో భాగంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులు తల్లిదండ్రుల అనుబంధం, కుటుంబ విలువల గురించి ప్రదర్శించిన నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత, రైతు మన నేస్తం, జంక్ ఫుడ్ తినడం వలన కలిగే అనర్థాలను కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించి ఎంతో ఆలోచింప చేశారు. విద్యార్థులు దేశ సంస్కృతి సంప్రదాయాలు, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం, కుంభమేళా, తోలుబొమ్మలాట, జానపద నృత్యాలు , నాటికలు,వివిధ అంశాలలో చేసిన ప్రదర్శనలు ఆద్యంతం ఆసక్తికరంగా సాగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రకాష్ రావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంతో పాటు పోటీపడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే తమ లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికి అనుగుణంగా అడుగులు వేయాలని ఈ మహా యజ్ఞంలో తల్లిదండ్రులు కూడా తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి విద్యార్థుల యొక్క ఔన్నత్యానికి తోడ్పడాలని తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి ఐ.ఐ.టి., ఒలంపియాడ్, కరాటే ,డ్యాన్స్ లలో శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పాడు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:




కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ యుఎంఈ ఈడి ఎన్జీవో ఆద్వర్యంలో సోమవారం పస్ట్ లీప్ జాబ్ రెడీనేస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ రాజీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వారి నైపుణ్యాలను మెరుగు పరుచుకోవలని తెలియజేశారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూఈ కార్యక్రమం 25 రోజులు ఉంటుందన్నారు. లైఫ్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్ నేర్పిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాజశేఖర్,కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# మాట తప్పని ఎంపి ఈటల..

## జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి.. రైల్వే అధికారుల స్థల పరిశీలన





*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*
జమ్మికుంట, కొత్తపల్లి, ధర్మారం, రామన్నపల్లి ప్రాంతాల ప్రజల చిరకాల సమస్య జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో ఫ్లాట్ ఫాం నెంబర్ 2నుండి, 1వ ఫ్లాట్ ఫాం మీదుగా స్టేషన్ ఆరుబయటకు రావడానికి గడిచిన 10 సంవత్సరాల కాలంలో పట్టాలు దాటుతున్న ప్రజలు ప్రమాదవశాత్తు ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనలపై గత మూడు రోజుల క్రితం జమ్మికుంటకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసుబోజుల వెంకన్న, యండి సలీంపాషాలతో పాటు మరికొంత మంది కొత్తపల్లి వాసులు హైద్రాబాద్‌లో ఉన్న ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసి, ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం విజ్ఞప్తి చేయగా, హామీ ఇచ్చిన మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ సికిం ద్రాబాద్‌లోని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌తో మాట్లాడి, తక్షణమే జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవల్సిందిగా ఈటల ఆదేశించడంతో, సోమవారం రామగుండం అసిస్టెంట్ సివిల్ ఇంజనీర్ మనోజ్‌కుమార్ గుప్తా, మరికొంత మంది రైల్వే అధికారులు జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ కంకణాల సురేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జీడి మల్లేష్‌లు అధికారులకు స్వాగతం పలికి, పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు.

అనంతరం వచ్చిన రైల్వే ఇంజనీరింగ్ అధికారులు, అత్యంత విశాలంగా ఉన్న జమ్మికుంట రైల్వే స్టేషన్ ప్రాంగణాన్ని నిశితంగా పరిశీలించారు. జమ్మికుంటలో గత 40 సంవత్సరాలుగా అతిపెద్దదైన ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) గోదాంలు కల్గి ఉన్న ఈ రైల్వేస్టేషన్ నుండి కిలో మీటర్‌నర ప్రత్యేక రైల్వేలైన్ ఉండడం, ఇక్కడి నుండి భారతదేశంలోని అనేక రాష్ట్రాలకు ఇక్కడి నుండి నిల్వ చేసిన బియ్యం, గోదుమలు తరలిస్తుంటారు. నిత్యం రైల్వేస్టేషన్‌లో వేలాది మంది ప్రయాణికుల తాకిడితో, రద్దీగా ఉండే ఈ స్టేషన్ కొత్తపల్లి పరిసర ప్రాంత వాసులకు తీవ్ర ఇబ్బందిగా మారిన విషయాన్ని రైల్వే అధికారులు గుర్తించారు. కొత్తపల్లి నుండి జమ్మికుంటకు రావడానికి అవతలి పక్కన ఉన్న ప్రజలు మూడు కిలోమీటర్లు ప్రయాణించి, జమ్మికుంటకు రావల్సి ఉంటుంది. ఈ సమస్యను గుర్తించిన రైల్వే అధికారులు తీవ్రంగా స్పందించారు. కొత్తపల్లి నుండి జమ్మికుంట పట్టణాన్ని అనుసందనించే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అత్యంత అవసరమని, రైల్వే సివిల్ ఇంజనీర్ మనోజ్‌కుమార్ గుప్తా అన్నారు. కొత్తపల్లి వైపు అదనంగా మరో టికెట్ బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని, దానితో పాటు ప్రయాణికులలో వృద్దుల సౌకర్యార్థం ఎక్స్‌లేటర్ సౌకర్యం కల్పించాలని బిజెపి నేతలు అధికారులకు విజ్ఞప్తి చేసారు. వాటికి అనుగుణంగా అధికారులు స్థల రైల్వేస్టేషన్ పొడవు, వెడల్పులను కొలతలు వేసి, తాత్కాలిక మ్యాప్ సిద్ధం చేసారు. రైల్వే స్టేషన్‌లో ఉన్న అపరిశకృత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఖాజీపేట-బలార్షా సెక్షన్‌ల మధ్య అత్యధిక ఆదాయాన్ని సమకూరుస్తున్న రెండోవ రైల్వే స్టేషన్ జమ్మికుంట అని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైల్వే ఇంజనీరింగ్ అధికారి మనోజ్‌కుమార్ గుప్తా సమగ్రమైన నివేదిక తయారు చేసి, రెండు, మూడు రోజులలో ఉన్నతాధికారులకు సమర్పిస్తామని ఆయన అన్నారు. ప్రజల విజ్ఞప్తుల మేరకు సత్వరంగా స్పందించిన మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తక్షణంగా చొరవ చూపడం పట్ల ఈ ప్రాంత ప్రజలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞప్తులు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కసుబోజుల వెంకన్న, యండి సలీంపాషా, బిజెపి నాయకులు మోతే స్వామి, ఇటుకాల స్వరూప, పల్లపు రవి, నిరూపరాణి, స్వరూప, ఇనుగాల రత్నాకర్, రాకేష్‌ఠాగూర్, గుర్రం పర్శురాములతో పాటు పలవురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# రూ. 55 లక్షలతో.. లక్ష్మిగణపతి ఆలయం నిర్మాణం..

### గడప పూజకు హాజరైన ప్రముఖులు..





*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*
హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లి-హుజురాబాద్ మద్యన ఉన్న కెసి కెనాల్ సమీపంలో బోర్నపల్లికి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ సందానకర్త దొంత రమేష్, ఆయన మిత్రబృందం ఆధ్వర్యంలో దాతల సహాకారంతో 55లక్షల రూపాయలతో నిర్మించిన శ్రీ లక్ష్మిగణపతి దేవాలయ ప్రాంగణంలో సోమవారం సుదీనం కావడంతో, వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య నల్లరాతి ద్వారాన్ని ఆలయ కమిటీ, బ్రాహ్మణులు శాస్రోక్తంగా గడప ప్రతిష్ట చేసారు. ఈ కార్యక్రమానికి రాజు, హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, సింగాపూర్ సింగిల్ విండో చైర్మన్ కె సుగుణాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వామిరెడ్డి, దేశిని కోటిలు హాజరైయ్యారు. ఆలయ ప్రధాన పూజరి భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో బ్రాహ్మణులు శాస్రోక్తంగా పూజలు నిర్వహించగా, బ్రహ్మముహుర్తంలో ఆలయానికి ద్వారాన్ని అమర్చారు. చుట్టుపక్కల ఉన్న ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, బోర్నపల్లి, హుజురాబాద్ పట్టణ వాసులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షులు దొంత రమేష్ మాట్లాడుతూ ప్రజల స్వచ్ఛంద విరాళాలతో ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఆలయంలో మరికొన్ని చిన్న చిన్న పనులు మిగిలిపోయి ఉన్నాయని, రానున్న శ్రావణమాసంలో శ్రీ లక్ష్మి గణపతి విగ్రహా ప్రతిష్ట వైభవంగా నిర్వహిస్తామని ఆయన అన్నారు. శ్రీ లక్ష్మిగణపతి ఆలయానికి పట్టణ ప్రజలు మరింత ముందుకు వచ్చి, ఆర్థిక సహాకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బోపాల్‌రావు, గొల్లపల్లి రవీందర్, దేవి సిల్క్స్ విజయ్‌కుమార్‌లతో పాటు వందలాది మంది బోర్నపల్లి, హుజురాబాద్ పట్టణ వాసులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కోర్సు ప్రారంభం



*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*
జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ సర్టిఫికెట్ కోర్సు ను సోమవారం కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ... నేటి ఆధునిక సాంకేతిక కాలంలో కంప్యూటర్ విద్యకు చాలా ప్రాధాన్యత ఉందన్నారు. నెల రోజుల పాటు కళాశాలలోని విద్యార్థులందరికి ఎంఎస్ వర్డ్, ఎంఎస్ ఎక్సెల్, ఎంఎస్ పాయింట్ వంటి తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఓదెలు కుమార్, కంప్యూటర్ విభాగం ఇంచార్జీ కిరణ్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ పి. సుమ, డాక్టర్ రవి ప్రకాష్ రావు, ఎస్. రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద వార్త



## ఇష్టపడి చదవాలి.. కష్టపడి ఎదగాలి..

### ప్రభుత్వ మోడల్ స్కూల్స్‌లో పరీక్ష ప్యాడ్‌లు, ఫైల్స్ అందించిన శిరీష..



*జమ్మికుంట/హుజురాబాద్,*
ప్రభాతవార్త: ప్రభుత్వ గురుకులాలలో, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యనభ్యసిస్తున్న పదోవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినీలు ఈ ఆధునిక సమాజంలో మహిళలు అబలలు కాదు.. సబలలు అనిపించుకోవడానికి ఇప్పటి నుండే చదవుపై మమకారంతో ఇష్టపడి చదవాలని, కష్టపడి పైకి ఎదగాలని బిఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు, సామాజికవేత్త ఆకినపల్లి శీరిష విద్యార్థినీలకు పిలుపునిచ్చారు. సోమవారం జమ్మికుంట, ఇల్లందకుంట మండల కేంద్రాలలోని కస్తూరిబ మోడల్ పాఠశాల, కళాశాలలో, ఈ నెల 5వ తేది నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకి ప్రశాంతంగా, మానసికంగా, నిశ్చలంగా ఉండి, ఇష్టంతో చదవాలని విద్యార్థులను ఉద్దేశించి, శీరిష వారికి పలు సూచనలు చేసారు. పరీక్షలు అనగానే ఆందోళన, అదుర్థ, అయోమయానికి గురి కాకుడదని, సంవత్సర కాలంగా చదివిన పాఠ్యాంశాలను మదిలో నెమరువేసుకుని, దృడ సంకల్పంతో పరీక్షలకు హాజరుకావాలని, ఆకినపల్లి శీరిష విద్యార్థినీలకు తెలిపారు. ఉన్నత లక్ష్యాలు సాధించి, జీవితంలో స్థిరపడి, జన్మనిచ్చిన తల్లిదండ్రుల కష్టానికి ఫలితంగా విద్యనేర్పిన గురువుల పేరు నిలిపే విధంగా విజయాలను సాధించాలన్నారు. అనంతరం మనము, మన కుటుంబం అనే భావనతోనే ఉండకుండా, పుట్టి పెరిగిన గ్రామాన్ని విద్యను అందించిన విద్యాసంస్థలకు చేయుత నివ్వాలని శీరిష పేర్కొన్నారు. పరీక్ష రాయబోతున్న విద్యార్థినీలందరికి శుభాకాంక్షలు తెలిపి, వంద మందికి పైగా విద్యార్థినీలకు ఉచితంగా విలువైన ప్యాడ్‌లు, విలువైన సర్టిఫికెట్లు భద్రపర్చుకోవడానికి ఫైల్స్ అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపల్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అదిగో పులి... ఇదిగో తోక..?

**- అడవీ శ్రీరాంపూర్‌లో పెద్దపల్లి అడుగుల గుర్తింపు**
**- జాడను గుర్తించలేని అధికారులు**
**- భయాందోళనలో మండల ప్రజలు**

*ముత్తారం, ప్రభాతవార్త.*



అదిగో పులి... ఇదిగో తోక... అన్న చందంగా తయారయ్యింది పెద్ద పులి జాడ. ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామం కోయ చెరువు సమీపంలో ఆదివారం పెద్ద పులి అడుగులను ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. అయితే పులి ఎటు వైపు ఉంది, ఏ మార్గం గుండా ప్రయాణం చేస్తుందో అటవీ శాఖ అధికారులు గుర్తించ లేకపోతున్నారు. అటవీ ప్రాంతంలో సిసి కెమరాలు లేకపోవడంతో పులి జాడ లభించడం లేదు. పులి వయస్సు సుమారు 4 సంవత్సరాల వయస్సు ఉంటుందని అడుగుల కొలతలను బట్టి అటవీ శాఖ అధికారులు అంఛనా వేస్తున్నారు. గతంలో మచ్చుపేట వద్ద ఆవుల మందపై పులి దాడి చేయగా, అందులో ఒక ఆవు మృతి చెందింది. ఈ క్రమంలో మృతి చెందిన ఆవు కళేబరం వద్ద ఫారెస్ట్ అధికారులు సిసి కెమరాలు ఏర్పాటు చేసినప్పటికీ ఆ వైపు గుండా పులి మళ్లీ కనిపించలేదు. అంతేగాకుండా గత నాలుగు సంవత్సరాల క్రితం కూడా పులి ముత్తారం మండల పరిధిలో సంచరించినట్లు అధికారులు గుర్తించారు. మళ్లీ పులి ఆదివారం మండలంలో కోయ చెరువు వద్ద సంచరించినట్లు అధికారులు ధృవీకరించడంతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దీంతో ఫారెస్ట్ అధికారులు పశువుల మేతకు వెళ్లే వారు, పొలాల వద్దకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగక ముందే అధికారులు పులి జాడను గుర్తించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

### సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్

గోదావరిఖని, ప్రభాతవార్త:




కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించి, అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 1 నుంచి 7 వరకు రాష్ట్రంలో జరుగుతున్న క్యాంపెయిన్‌లో భాగంగా రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ప్లాంట్ గేట్ నెంబర్ 2 ముందు సోమవారం నిర్వహించిన గేటు మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కనీస వేతనాలు ఉమ్మడి రాష్ట్రంలో 2006 నుండి 2012 మధ్య సవరణలు చేశారని, చివరిసారి బిఆర్ఎస్ ప్రభుత్వం 2021లో కొన్ని జీవోలను సవరించిందని, కానీ అది అమలుకు నోచుకోలేదన్నారు. 5 సంవత్సరాలకు ఒకసారి సవరించాల్సిన జీవోలు 12 సంవత్సరాల కాలం గడిచిన సవరించలేదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా పారిశ్రామిక యజమానులకు లాభాలు పెంచడం కోసం మాత్రమే పనిచేస్తున్నాయని, కార్మికుల వేతనాలు మాత్రం పెంచలేదని, యజమానులకు వేల కోట్ల లాభాలు అర్జించే విధంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలు పెంచాల్సిన తరుణంలో, జీవోల సవరణ పేరుతో తగ్గించి తన వర్గ నైజాన్ని చాటుకుందని విమర్శించారు. ఇప్పటికైనా కనీస వేతనాల సలహా మండలిలో మిగతా సంఘాలకు ప్రాతినిథ్యం కల్పించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా చేసి వినతి పత్రాలు ఇవ్వాలని, అలాగే మార్చి 7న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున జరిగే ధర్నాకు రాష్ట్రంలోని కాంట్రాక్ట్ కార్మికులు అందరూ హాజరై ధర్నాను విజయవంతం చేసి, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి కనీస వేతనాలను సాధించుకునేందుకు కార్మికులందరూ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.కుమారస్వామి, ఎ.ముత్యం రావు, ఎన్.బిక్ష పతి, ఎం.రామాచారి, ఆర్ఐడబ్ల్యూయు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్, నాయకులు దండ రాఘవరెడ్డి, కాదశి మల్లేష్, కే.రాజ్ కుమార్, చంద్రమోళి, ఎ.శంకర్, నారాయణ, కనకయ్య, అజయ్, విజయ్, శంకర్, నారాయణ రెడ్డి, శ్రీనివాస్, రాజయ్య, రవి, నరేష్, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికులను వేధిస్తే సహించేది లేదు

### -ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

కార్మికులను వేధిస్తే సహించేది లేదని ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్ అన్నారు. ఓసిపి 3 సిహెచ్‌పి కార్మికులను వేధిస్తున్నారని సోషల్ మీడియాలో సిహెచ్‌పి కార్మికుల వీడియో వైరల్ కాగా, దీనిపై స్పందిస్తూ ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు ఓసిపి 3 సిహెచ్‌పి కార్మికులను సోమవారం కలిసి, సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓసిపి 3 సిహెచ్‌పిలో గత కొంత కాలంగా షిఫ్ట్ ఇంజనీర్, ఫోర్మెన్ కార్మికులను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని, సిహెచ్‌పిలో ఒక షిఫ్ట్‌కు సూపర్ వైజర్‌గా ఉన్న ఐఎన్‌టియుసి నాయకుడు ఆ షిఫ్ట్ కార్మికులను ఎంతో కాలంగా తనకు అనుకూలంగా లేరని అనేక విధాలుగా కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని, పని పేరుతో కార్మికులపై అధిక పని భారం మోపుతూ కార్మికులను శారీరకంగా, ప్లేడేలు, ఓటిలు కట్ చేస్తూ కార్మికులను మానసికంగా, ఆర్థికంగా దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నాడని, అందుకు షిఫ్ట్ ఇంజనీర్ వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా ఏరియా జిఎం చొరవ తీసుకొని



సిహెచ్‌పిలో జరుగుతున్న ఆగడాలను అరికట్టి సదరు యూనియన్ నాయకుడిపై, షిఫ్ట్ ఇంజనీర్‌పై చర్యలు తీసుకొని సిహెచ్‌పి కార్మికులకు న్యాయం చేయాలని, లేకపోతే కార్మికులందరితో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు రాజారత్నం, జిగురు రవీందర్, అన్నారావు, శ్యాంసన్, సాంబ శివ రావు, శంకర్, రమేష్, లక్ష్మినారాయణ, శ్రీనివాస్, తిరుపతి, రత్నం, సురేష్, సంపత్ తదితరులున్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పద్మజ,ఎంపీఓ అనిల్ రెడ్డి,ఏపీవో సదానందం ఈ క్రింది ఎజెండా అంశాల పై పంచాయితీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మెట్లు,ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల తో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పద్మజ మాట్లాడుతూ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్,డిఎస్ఆర్ యాప్ ఎంట్రీ చేసి 202425 సంవత్సరం ఇంటిపన్ను వసూలు డిసిబి లైబ్రరీ సెస్ జమ చేయుట,ఎల్ఎస్ఆర్ దరఖాస్తు దారుల నుండి ఫీజు చెల్లించేలా చర్యలు,షార్ట్ ఫాల్ దరఖాస్తులను మరోసారి అప్లోడ్ చేయుట తీసుకొనుట విడబ్ల్యూఎస్సి ,ఈజి ఎస్ క్యాష్ బుక్ ల నిర్వహణ,అన్ని రికార్డు ల అప్డేట్,నర్సరీ నిర్వహణ, 202425 బడ్జెట్ తయారీ,జిపిడిపి ప్లాన్ ఎంటర్ చేయుట,ఎంపీడబ్ల్యూ లకు ఇన్సూరెన్స్ కల్పించుట (అతి ముఖ్యం ) సెల్ టవర్ ల సమాచారం. గ్రామంలో ఉన్న అన్ని దుకాణం లు గుర్తించి రిజిస్టర్ వ్రాసి ట్రేడ్ లైసెన్స్ ల వసూలు చేయుట, 202425 డిమాండ్ లో ఇంటిపన్ను తొలగించుటకు శిథిలమైన ఇండ్లు, ఇల్లు ఉండి టాక్స్ లేని వాటిని గుర్తించి రిజిస్టర్ వ్రాయుట,సిసి చార్జీలు,తగ్గించేలా ప్లాన్ తయారు, థర్డ్ వైర్ లేని స్తంభాల వివరాలు, క్యాష్ ఇన్ హ్యాండ్ ట్రెజరీ లో జమచేయుట,ఐహెచ్ హెచ్ ఎల్ లబ్ధిదారుల డాక్యుమెంట్ వెరఫికేషన్,ఇతర అంశాములపై తగు సూచనలు చేయడం జరిగింది.

## మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

### - ఆర్జీ I సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం జిఎం కార్యాలయంలో మహిళా ఉద్యోగినులు, సేవా సమితి శిక్షకులతో జిఎం కార్యాలయంలో ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి మహిళా ఉద్యోగస్తులకు, గృహిణులకు, మహిళలకు, వివిధ ఆటల పోటీలను స్థానిక జిఎం కాలనీ గ్రౌండ్ గోదావరి కళా ప్రాంగణంలో ఈ నెల 6న గురువారం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 8న శనివారం స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో అత్యుత్తమ సేవలందించిన మహిళలకు సన్మానం, మహిళలచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రధానం ఉంటుందని తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, సీనియర్ పిఓ హన్మంత రావు, సేవా జాయింట్ సెక్రటరీ బినా సింగ్, కోఆర్డినేటర్లు తిరుపతి, రవి కుమార్, సేవా శిక్షకులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

### -మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని ప్రజలందరు ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలో కార్యాలయ సిబ్బందితో కలిసి స్వయంగా ఇంటి పన్నులు, నల్ల బిల్లులు ట్రేడ్ లైసెన్స్ ఫీజుల తోపాటు ఇతర పన్నులు చెల్లించాలని ప్రజలు పన్నుల చెల్లింపు ద్వారా మున్సిపల్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఎట్టి పరిస్థితిలో నిర్లక్ష్యం వహించకుండా వంద శాతం పన్నులు వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నుల బకాయిలు పేరుకు పోయాయని తద్వారా మోలిక వసతుల కల్పనలు అభివృద్ధి పనులు కుంటు పడుతున్నాయని ప్రజలు సహకరించి పన్నులు సకాలంలో చెల్లించాలని సూచించారు. ప్రజలందరూ పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపల్ పరిధి లోనివార్డుల అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. కమిషనర్ తో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 6, 7తేదీలలో ఫ్లెక్స్ ప్రింటింగ్ షాప్‌ల బంద్ పిలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 6, 7న ఫ్లెక్స్ ప్రింటింగ్ షాప్‌లు స్వచ్ఛందంగా బంద్ పాటించాలని పెద్దపల్లి జిల్లా ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు వొల్లాల ప్రసాద్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా ఫ్లెక్స్ ప్రింటింగ్ అసోసియేషన్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వొల్లాల ప్రసాద్, ఉపాధ్యక్షులుగా పూసాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గంద్ర జగన్మోహన్ రావు, సహాయ కార్యదర్శిగా నాగెల్లి రాకేష్‌తోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వొల్లాల ప్రసాద్ మాట్లాడుతూ ఫ్లెక్స్ ప్రింటింగ్‌కు అవసరమయ్యే ముడిసరుకు ధరలు పెరిగినందు వల్ల ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చాలా జిల్లాలో బంద్ పాటించారని, అందులో భాగంగా పెద్దపల్లి జిల్లా జిల్లాలో బంద్ పాటించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ బంద్‌కు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.

## మసీద్‌ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

రంజాన్ మాసంలో ముస్లింలు ప్రత్యేక పార్థనలు చేసుకునేందుకు వీలుగా మసీదుల వద్ద ఈ నెల 2 నుంచి 30 వరకు సంబంధించిన అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఉపాధ్యక్షులు కొమ్మ చందు యాదవ్, రేణికుంట్ల నరేంద్ర ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. యుద్ధ ప్రాతిపాదికన అధికారులు సిబ్బందితో ఒక కమిటీ ఏర్పాటు చేసి ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార బృందం నిరంతరం పర్యవేక్షించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన డిమాండ్ చేశారు.

# పేదవారి సొంతింటి కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం

## మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాసరెడ్డి

గంగాధర.. ప్రభాత వార్త

..గంగాధర మండలం కురిక్యాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి పనులను ప్రారంభించిన చైర్మన్ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని ఇండ్లు లేని అర్హులైన పేదలకు సొంత ఇంటిని కట్టి ఇవ్వడానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించింది. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో 10 మంది అర్హులైన



లబ్ధిదారులకు సోమవారం ముగ్గు పోసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. గత పది ఏళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క నిరుపేదకు కూడా నిరుపేదకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించింది. కురిక్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు

# వీణాదరి లో పది విద్యార్థులకు ఆశీర్వాద వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,

మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆశీర్వాద వేడుకలనునిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ భాష్యం నవ్య కుమార్ సింహాచలం జగన్మోహన్ స్వామి విద్యార్థులను వేదమంత్రాలతో ఆశీర్వచనాలను



అందజేశారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, మన సంస్క ృతి సంప్రదాయాలను గౌరవించుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా, ఇష్టంగా చదువుకున్నప్పుడే విజయం బానిసవుతుందని అన్నారు. గురువులను, పెద్దలను గౌరవించాలని సూచించారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షల భయాన్ని వీడి విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు, ఆంజనేయులు, రాజమోళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, దివ్య, సరిత, శ్రీనివాస్, దీపిక, సాహితీ, సౌమ్య, తేజ, సువర్ణ, లాస్య, మరియు పలువురు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా తైక్వాండోలో అక్షయ విద్యార్థులకు పసిడి పథకాలు



చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని అర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లోని విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించిన తై క్వాండో పోటీలలో పాల్గొని పసిడి పథకాలను సాధించి పాఠశాల కీర్తి కెరటాన్ని నలుదిశలో చాటారు. ఈ మేరకు జగిత్యాల్ జిల్లాలో ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలను టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు విద్యార్థులు జి మన్విత్ జి వర్షిని ఏ అమూల్య జి. రిషి రామ్ బి కుమార స్వాములు పాల్గొని బంగారు పతకాలను సాధించి కీర్తి కెరటాన్ని ఎగరవేశారు గణ సాయి నాయక్ సిల్వర్ పథకాన్ని సాధించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపల్ తమ్ముడి శ్రీమతిలు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు శిక్షణ ఇచ్చిన కోచ్ నాగరాణిని అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలోని విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని అన్నారు మాథెమాటిక్స్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయిలో కూడా పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని గుర్తు చేశారు ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు కూడా వాళ్లను అభినందించారు

## బాధితులను గుర్తించి డబ్బు అందజేసిన పోలీసులు

### నిజాయితీని చాటుకున్న గుండి గ్రామ కార్యదర్శి ఎస్ శ్రీనివాస్.

రామడుగు ప్రభాతవార్త,



రామడుగు మండలం గుండి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఎస్ శ్రీనివాస్ సోమవారం విధులకు హాజరయ్యేందుకు కరీంనగర్ నుండి గుండి గ్రామానికి వెళ్తుండగా రామడుగు గ్రామ శివారులోని కొత్తగా నిర్మించిన బ్రిడ్జి వద్ద యాభై వేల రూపాయల నగదు దొరికింది. ఈ విషయాన్నీ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ సమాచారాన్ని అందించారు వెంటనే చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఈ విషయాన్ని పోలీసులకు తెలిపారు సాధ్యమైనంత తొందరగా బాధితుల్ని గుర్తించి ఆ డబ్బును అందజేయాలని కోరారు విషయాన్నీ తెలుసుకుని పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు అనే పద్యంలో భాధితులని తొందరగానే పోలీసులు గుర్తించారు.సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన గంగు ఎల్లయ్య (55) గా గుర్తించారు. బాధితుడు గంగు ఎల్లయ్య తమ గ్రామంలో నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయానికి గాను విగ్రహాల కొనుగోలుకై రామడుగు కు వస్తుండగా మార్గమధ్యలో డబ్బును పోగొట్టుకున్నాడని బాధితుడు పోలీసులకు తెలిపాడు. ఈ డబ్బును పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ నుండి తీసుకుని కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ. లక్ష్మీనారాయణ (శాంతి భద్రతలు) చేతుల మీదుగా బాధితుడు గంగు ఎల్లయ్య కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ గౌడ్, రామడుగు ఎస్సై శేఖర్ పలువురుగ్రామస్థులు పాల్గొన్నారు

# పత్తి క్వింటాల్ కు గరిష్ట ధర రూ. 7050

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు విడి పత్తి 158 క్వింటాళ్లు 15 వాహనాలలో రైతులు సోమవారం విక్రయానికి తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ. 7050, మోడల్ ధర రూ. 7000, కనిష్ట ధర రూ. 6700 పలికింది. కాటన్ బ్యాగ్స్



లలో 3 క్వింటాళ్ళు ఆరుగురు రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ. 6400, మోడల్ ధర రూ. 6200, కనిష్ట ధర రూ. 6000 పలికిందని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.

# చొప్పదండి వార్త



## అభివృద్ధి పనులకు కేంద్రమంత్రికి ప్రతిపాదనలు అందించిన బిజెపి శ్రేణులు



మల్యాల, ప్రభాతవార్త

ఒంద్రమంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ను సోమవారం మల్యాల మండల బిజెపి నాయకులు కలిశారు , ఈ సందర్భంగా మండలానికి గతంలో కోటి రెండు లక్షల అభివృద్ధి పనులు కేంద్రమంత్రి మంజూరు ఇవ్వగా 90 లక్షల వరకు పనులు పూర్తయినందున వాటి ప్రారంభోత్సవానికి ఈ సందర్భంగా కేంద్రమంత్రిని ఆహ్వానించారు, అంతేకాకుండా మండలంలో పలు గ్రామాలలో హైమాక్స్ లైట్లు ఈజీఎస్ సీసీ రోడ్డు డ్రైనేజీ తదితర పనుల కోసం పలు ప్రతిపాదనలు కూడా కేంద్రమంత్రికి అందజేశారు, కాగా సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఈ నెల 7 తర్వాత ప్రారంభించేందుకు వస్తానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు బిజెపి శ్రేణులు తెలిపారు, కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం ఓబీసీ జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి మాజీ ఎంపీటీసీ సంఘని రవి, నాయకులు నక్క ఆనందం, బొడిగే సురేష్, పొనుగంటి గౌతం, పో న్నం సాయికుమార్ , క టకం హర్షవర్ధన్, జవాజి రాజ్ కుమార్ పాల్గొన్నారు,

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో కుంకుమ పూజలు





మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం 14వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం మహా గౌరీ దేవికి సామూహిక కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు, స్థానిక గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు, అంతకుముందు పూజారులు అభిషేకాలు హారతి, మంత్రపుష్పం అమ్మవారికి ఓడిబియ్యం, మహా ప్రసాదం తదితర కార్యక్రమాలు నిర్వహించారు,

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేడిపల్లి



చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన సత్తయ్య లత దంపతుల కూతురు లహరిక వివాహము కరీంనగర్లో నిర్వహించడంతో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆర్నకొండ నాయకులు రెడ్డి సంఘం అధ్యక్షులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి ఎక్సైజ్ కానిస్టేబుల్ కుమార్ యాదవ్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి న్యాయవాది మునిగాలశంకర్ గంగాధర రవీందర్ లింగంపల్లి అజయ్ కుమార్ సిహెచ్ గోపి రాజ మల్లయ్య తదితరులు

# భోజన కార్మికురాలి మరణం ప్రభుత్వ హత్యే

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో భోజన కార్మికురాలుగా పని చేస్తున్న బొజ్జ సత్తవ్వ మరణం ప్రభుత్వ హత్యేనని సిపిఎం జిల్లా నాయకుడు ఎల్లారెడ్డి అన్నారు. భోజన కార్మికురాలు బొజ్జ సత్తవ్వ గుండెపోటుతో ఇటీవల మరణించగా, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల నాయకులు సోమవారం ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి కార్మికుల సమస్యలపై ఎన్నో సార్లు విన్నవించిన పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. కార్మికుల మెస్‌బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు, గౌరవ వేతనం 8 నెలల నుంచి పెండింగ్‌లో ఉండటం వల్ల కార్మికులు అప్పులు తెచ్చి పెట్టడం జరుగుతుందని, ఈ విధంగానే మనస్థాపానికి గురై అప్పుల బాధకు గుండె పోటు వచ్చి సత్తవ్వ మరణించిందని తెలిపారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కవిత, పులి వసంత, సత్తవ్వ, రాధా, నర్సవ్వ పాల్గొన్నారు.

# సైన్స్ అభివృద్ధితోనే అనేక సౌకర్యాలు

వేములవాడ, ప్రభాతవార్త.



సైన్స్ దినదిన అభివృద్ధి చెందుతూ నేడు మనం అనుభవిస్తున్న అనేక సౌకర్యాలను అందించిందని ప్రధానోపాధ్యాయులు బి.బన్నాజీ అన్నారు. వేములవాడ గర్ల్స్ జడ్పిహెచ్ఎస్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఇందులో 150 సైన్స్ ఎగ్జిబిట్స్‌ను విద్యార్థినీలు ప్రదర్శించారు. వేస్ట్‌మెనెజ్మెంట్ అంశంపై పోస్టర్ తయారీ ప్రదర్శ కూడా చేపట్టారు. గొప్ప శాస్త్రవేత్తలు, వారి పరిశోధనలు అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన వర్కింగ మోడల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బన్నాజీ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులలో సైంటిఫిక్ టెంపర్ అభివృద్ధి చెంది దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు అవుతారని, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సైన్స్ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు కృష్ణ, బాలరాజు, రాధికా, అరుంధతి, హరికృష్ణ, యాదగిరి, సత్య నారాయణ, మాధవి, సరళ, సరిత, స్వాతి, రవీందర్ రావు, సవిత, సిఆర్‌పి శ్రీనివాస్ తదితరులున్నారు.

# రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

## - స్వామివారిని దర్శించుకున్న 25వేల మంది భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్య నారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావంతో పార్కింగ్ ప్రదేశం



వాహనాలతో నిండిపోయింది. దాదాపు 30వేలపై చిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుని పరామర్శ

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం బావుసాయిపేట బిజెపి గ్రామ బూత్ అధ్యక్షుడు గుంటి పర్శ రాములు తండ్రి గుంటి భూమయ్య ఇటీవల మరణించగా, అదేవిధంగా ధర్మారం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు పొట్ల బాలమల్లు కుమారుడు పొట్ల రాకేష్ మృతి చెందగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి సోమవారం పరామర్శించారు. ముందుగా మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిన తెలిపారు. ఆయన వెంట బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, కొనరావుపేట మండల అధ్యక్షుడు మిర్యాల్‌కర్ బాలాజీ, మాజీ జడ్పిటిసి పల్లం అన్నపూర్ణ, మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్, దేవరాజు, సురేష్, రాజు, రవి, అభిషేక్, విజయ్ తదితరులున్నారు.

# మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన ప్రభుత్వ విప్

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో బొల్లిగుట్ట మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండే విధంగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య, మార్కెట్ డైరెక్టర్లు భాషెట్టి నాగరాజు, వాలియా నాయక్, ప్రభాకర్ రెడ్డి, అజీం, కాంగ్రెస్ జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, మండల నాయకులు పెంతల శ్రీనివాస్, మానక సత్యం, శ్రీధర్, సదానందం, రాజు నాయక్, నరేష్ నాయక్, రవి నాయక్ తదితరులున్నారు.



# వేములవాడ వార్త



## జాతర మహోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని దేవుని తండా, జై సేవాలాల్ ఊరు తండాలో మహంకాళి దేవాలయలో శ్రీ భద్రకాళి యంత్ర ప్రతిష్టాపన, మలకపేట గ్రామంలోని బొల్లి గుట్ట మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవంలో సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శించుకొని, ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండేవిధంగా దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య, మార్కెట్ డైరెక్టర్లు భాషెట్టి నాగరాజు, వాలియా నాయక్, ప్రభాకర్ రెడ్డి, అజీం, కాంగ్రెస్ జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, మండల నాయకులు పెంతల శ్రీనివాస్, మానక సత్యం, శ్రీధర్, సదానందం, రాజు నాయక్, నరేష్ నాయక్, రవి నాయక్ తదితరులున్నారు.

## కొనరావుపేట ఎంపిపిఎస్‌లో సైన్స్ ఫెయిర్

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట ఎంపిపిఎస్ పాఠశాలలో సోమవారం సైన్స్ ఫెయిర్ ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి మాలోతు మురళీ నాయక్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆడేపు రాజేశం హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు పలు రకాల ఎగ్జిబిట్స్‌ను తయారు చేసుకొచ్చి ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్‌ను వారు పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర మదన్ లాల్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రాము, వెంకటేశం, సంజీవ్, శృతి, అనూష, మాజీ ఎస్ఎంసి చైర్మన్ రమేష్ రెడ్డి తదితరులున్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న భీవండి కార్పొరేటర్

రుద్రంగి ప్రభాతవార్త:

మహారాష్ట్రలోని భీవండి మున్సిపల్‌కు చెందిన కార్పొరేటర్ రవి పాటిల్ సోమవారం వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితుల మధ్య స్వామి వారి ఆశీర్వచనం తీసుకున్నారు. ఆయన వెంట పవన్, రామా పూజారి, ప్రసాద్ బాయ్, తిరుమల, తదితరులు ఉన్నారు



# ఎస్టీలో ఏబిసిడి వర్గీకరణ చేయాలి



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
ఆదివాసి తెగలను గుర్తించి ఎస్టీలో ఏబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ లో ఆ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అత్యధికంగా జనాభా కలిగి ఉన్న లంబాడీలను కోయ, గోండులను పరిగణలో తీసుకొని ఎస్టీ వర్గీకరణ జరిగితే ఆదివాసి ఎరుకలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. విద్యాపరంగా, ఉద్యోగ పరంగా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందని ఆదివాసి ఎరుకలకు తీవ్రమైన నష్టము జరుగుతుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలకు అనుగుణంగా రిజర్వేషన్ ఫలాలు 10 సంవత్సరాలు కొనసాగాలని రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్నదన్నారు. రాజ్యాంగంలో 10 సంవత్సరాలు లోపు అభివృద్ధి చెందని తెగలను గుర్తించి మళ్లీ పది సంవత్సరాలు రిజర్వేషన్ పొడిగించి వారి అభివృద్ధికి తోడ్పడాలని రాజ్యాంగం చెబుతుందని గుర్తు చేశారు. రాజ్యాంగ ఫలాలు అధికంగా అనుభవిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న లంబాడీలను, కోయ, గోండు తెగలను ఎస్టీ తెగలతో కలిపి ఎస్టీలో ఏబిసిడి వర్గీకరణ చేస్తే ఇప్పటికి అభివృద్ధికి నోచుకోలేని ఎరుకల, తోటి, చెంచు, నక్కల, కమ్మర తెగలు నష్టపోవడం జరుగుతుందన్నారు. రాజ్యాంగం సుప్రీంకోర్టు సూచించిన సామాజిక, ప్రాథమిక సూత్రాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చెందని ఆదివాసి తెగలను గుర్తించి, అన్ని విధాలుగా ఆలోచించి ఎస్టీలో ఏబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కమలాపూర్ ఆసుపత్రిలో మూడు సంవత్సరాల తర్వాత పున: ప్రారంభమైన ఆపరేషన్లు...!!!

**కమలాపూర్, ప్రభాత వార్త:**
3 సంవత్సరాల విరామం తరువాత సోమవారం కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీ కి పెద్ద ఆపరేషన్ విజయవంతంగా జరిగింది. జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, డిసిహెచ్ఓ డాక్టర్ గౌతం చేసిన కృషి వలన ఆసుపత్రి



ఆపరేషన్ సేవలు తిరిగి ప్రారంభం కాగా సూపరిండెంట్ డాక్టర్ నరేష్, వైద్యులు సంతోషం వ్యక్తం చేసి స్థానిక ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. గత మూడేళ్లలో ఈ ఆసుపత్రిలో ఎటువంటి ఆపరేషన్ జరగలేదు. ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అభివృద్ధిని గమనించాలని, భవిష్యత్తులో ఆసుపత్రి సేవలను బాగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ఆపరేషన్ గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్య, నర్సింగ్ అధికారులు, ఇతర సిబ్బంది సహకారంతో నిర్వహించారు.

## బేతిగల్ లో గ్రామ దేవతల ప్రతిష్ట ఊరేగింపు

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో గ్రామ దేవతలైనా భూ లక్ష్మి - మహా లక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మొదటి రోజైన సోమవారం విగ్రహ ప్రతిష్టల ఊరేగింపు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో పాటు నీటి బిందలతో ప్రతిష్టలను ఆరగించారు. సాయంత్రం అర్చకులు నరసింహాచార్యులు ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణం, గణపతి పూజ, పుణ్యా హవచనం, రక్ష బంధంతో పాటు విగ్రహాలను మృతిక స్నపనము పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ బోల్తా

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**




బొమ్మకల్ శివారు మానేరు వాగునుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఓ ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డుపక్కన బోల్తా పడింది. ఇసుక అక్రమ రవాణా పై పోలీస్ లు కఠిన చర్యలు తీసుకుంటున్న ఇసుక రవాణా ఆగడం లేదు. స్థానికులు తెలిపిన వివరాల మేరకూ సోమవారం ఉదయం వాగు నుంచి ఇసుక లోడ్ తో వస్తున్న ట్రాక్టర్ బొమ్మకల్ గ్రామ శివారులో అదుపు తప్పి బోల్తా పడింది. ఈప్రమాదంలో ట్రాక్టర్ నడుపుతున్న మైనర్ అయిన డ్రైవర్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. అక్రమ రవాణా కు తోడు అనుభవం లేని డ్రైవర్లతో ప్రమాదాలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై రూరల్ పోలీసులను సంప్రదిస్తే ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

## డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
మడికొండ గ్రామంలోని డంపింగ్ యార్డ్ ను హుజురాబాద్ లో ఏర్పాటు చేద్దామన్న ప్రతిపాదనను విరమించుకోవాలని హుజురాబాద్ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ మడికొండ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించే సరికి అక్కడి డంపింగ్ యార్డ్ ను ప్రభుత్వ అధికారులు చాకచక్యంగా హుజురాబాద్ లో ఏర్పాటు చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. దీని వల్ల హుజురాబాద్ చుట్టూ ఉన్న పది గ్రామాల ప్రజలకు తీవ్రమైన విఘాతం కలుగుతుందని, వ్యవసాయక ప్రాంతమైన హుజురాబాద్ మండలంలో భూసారం, భూగర్భ జలాలు, వాతావరణం కాలుష్యం చెంది వ్యవసాయ పంటలు పండే అవకాశం కోల్పోతుందని అన్నారు. ప్రజలకు తీవ్రమైన అనారోగ్యం, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్, అలర్జీ వంటి సమస్యలు ఏర్పడతాయని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని విరమించుకోవాలని ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, పాక సతీష్, వేల్పుల ప్రభాకర్, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, మార్త రవీందర్, తునికి సమ్మయ్య, సందెల వెంకన్న, ఇమ్మడి దయాకర్, రామ్ రాజేశ్వర్ లు అన్నారు.

## పవిత్రమైన స్థలంలోనే స్వామివారి కళ్యాణం నిర్వహించాలి

**ధర్మపురి ప్రభాతవార్త.**



బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం పవిత్రమైన స్థలంలోనే నిర్వహించాలని స్థానిక బిజెపి నాయకులు డిమాండ్ చేస్తూ, సోమవారం స్థానిక దేవస్థానం అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణం బయట ప్రదేశంలో నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నారని, అట్టి స్థలం చెత్త వేయడానికి డంప్ యార్డు లాగా ఉపయోగిస్తున్నారని, అలాంటి స్థలంలో స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. ఇట్టి విషయంలో అధికారులు పునరాలోచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, పిల్లి శ్రీనివాస్, బండారి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, సత్యనారాయణ ,సూరజ్ , అప్పం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం

**గొల్లపల్లి ప్రభాత వార్త:**



జేసీఐ కరీంనగర్ శాతవాహన వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిల్వకోడూరులో ఉదయం 8,9 వ తరగతి విద్యార్థుల కు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం మధ్యాహ్నం 9,10 వ తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. కోఆర్డినే టర్గా జె ఎఫ్ డి జేసి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు తల్లిదండ్రుల యొక్క విలువ చదివిన విషయాలు గుర్తుపెట్టుకోవడం గురించి కఠినమైనవి సులభం చేసుకోవడం గోల్స్ సెట్టింగ్ సేట్ చేసుకోవటం విద్య విలువ, విజయం యొక్క రహస్యం, మొదలగు విషయాలు విద్యార్తుల హృదయాలకు హత్తుకునేలా వివరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎస్ కె ఇక్రా మొదటి బహుమతి, ద్వితీయ, తృతీయ బహుమతులు కృష్ణ ప్రభాస్,లక్ష్మి శ్రీ గెలుపొందారు వారికిబహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో శాతవాహన ప్రెసిడెంట్ జేసి సాయిబాబు ,సెక్రటరీ సుధాకర్ ,వైస్ ప్రెసిడెంట్ శ్రీకర్,పిఆర్ డైరెక్టర్ జాహ్నవి,సర్వీస్ డైరెక్టర్ రాజమణి జేసిఐసభ్యులనుఘనంగా సన్మానించారు

## ప్రభుత్వ పాఠశాలకు వంట సామాగ్రి అందజేత

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని వెల్ది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రభుత్వం అందజేసిన నూతన వంట సామాగ్రిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పాముల సౌజన్య చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సౌజన్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలోని విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచికరమైన భోజనాన్ని ప్రతిరోజు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శంకరయ్య, శ్రీనివాస్, అంజయ్య, వనజ, వనిత,వీణ, సురేఖ,గోవర్ధన్, మజాహార్,వెంకటేశ్వర్లు, పిటి ఉనిష్ పాషా, వంట నిర్వాహకులు పాల్గొన్నారు..

## కిష్టారం దెబ్బతిన్న ఇళ్లన్నీ మరమ్మత్తులు చేయిస్తాం

**సత్తుపల్లి మార్చి 3 ప్రభాత వార్త:**
సత్తుపల్లి మండలం కిష్టారం ఓపెన్ కాస్ట్ గని లో బొగ్గు ఉత్పత్తి కోసం ప్రతిరోజు బాంబు బ్లాస్టింగ్ ప్రభావం మూలంగా కృష్టారంలోని బీసీ, ఎస్సీ,కాలనీలోని ఇల్లు దెబ్బతింటున్నాయని గత కొంతకాలం నుండి బాధితులు సింగరేణి అధికారులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ల దృష్టికి తీసుకెళ్తూ వస్తున్నారు. కిష్టారంలోని పై కాలనీవాసులు బాంబ్ బ్లాస్టింగ్లు మూలంగా పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారిగా అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి వీరి సమస్య తీసుకెళ్లడం జరిగింది.

# క్రికెట్ విజేతలకు బహుమతులు అందించిన సుజిత్ రావు

మెట్ పల్లి(మల్లాపూర్)ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రం లో గత కొన్ని నుండి జరుగుతున్న మల్లాపూర్ మండల ప్రిమీయర్ లీగ్ 3వ సీసన్ చివరిదశకు చేరకుకోవడంతో..సోమవారం ముఖ్య అతిధిగా టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పాల్గొని ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. హోర హోరిగా జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో స్టార్ ఈ ఎన్ టి హాస్పిటల్ టీం పైన సామ నైట్ రైడర్స్ టీం గెలుపొందారు.ఈ సందర్భంగా సుజిత్ రావు మాట్లాడుతూ..క్రికెట్ క్రీడాకా రులకు చక్కటి మంచి అవకాశం కల్పించిన ఎం పి ఎల్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, విజేతలకు, రన్నర్ టీం లను అభినందించారు. ఇలాగే ముందుముందు మంచి కార్యక్రమలు నిర్వహిం చుకోవాలని, ఇలాగే మండల స్థాయి కాకుండా నియోజకవర్గ స్థాయి లో మంచి ఉన్నత స్థాయి కి ఎదగాలని,అందుకుగాను తన వంతుగా కృషి చేస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎం పి ఎల్ చైర్మన్, నిర్వహకులు మెహబూబ్ ఖాన్,టీం ఓనర్స్ పుల్లూరి రాము,రఫీ,గడ్డం శ్రీను, కనుక సంజీవ్, బద్దం శేఖర్,రాజేందర్, యండి షకీల్, గౌతమ్,సామ రాకేష్, ఆర్గనైజర్స్ బండి స్వామి గౌడ్,గుండేటి శ్రీను,మేకల సతీష్,ముసక్కరి రాకేష్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,టీపీసీసీ ఫిషర్మన్ ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, వెంకట గిరి,యండి జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతన జీవోలు సవరించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



షెడ్యూల్డ్ పరిశ్రమల కనీస వేతనాల డ్రాఫ్ట్ నోటిఫికేషన్స్ సవరించి రూ.26వేలు కనీస వేతనం నిర్ణయించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న క్యాంపెయిన్‌లో భాగంగా సోమవారం రామగుండం రైల్వే డిపో వద్ద కాంట్రాక్టు కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్లలో కనీస వేతన డ్రాఫ్ట్ జీవోలను 2024 జనవరిలో విడుదల చేసిందని, అయితే కేవలం ప్రస్తుతం కాంట్రాక్టు కార్మికులు పొందుతున్న బేసిక్‌లో కరువు భత్యం (విడిఎ) కలిపి కొత్త జీవోలు విడుదల చేసింది తప్పితే ఒక రూపాయి కూడా పెంచలేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ఐదు జీవోలను విడుదల చేస్తూ కనీస వేతనాన్ని 18,019 రూపాయలుగా నిర్ణయించి జీవోలు విడుదల చేసిందని, కానీ పారిశ్రామికవేత్తలు, యాజమాన్యాల ఒత్తిడి మూలంగా గెజిట్లో ముద్రించకుండా తొక్కి పట్టి అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే కనీస వేతనం 26వేల రూపాయలు చేస్తామని కార్మికులకు హామీ ఇచ్చిందని, కానీ ఈ ప్రభుత్వ మోసం చేసి కొత్త సీసాలో పాత సారా లాగా జీతాలు పెంచకుండానే డ్రాఫ్ట్ జీవోలు విడుదల చేసిందని, కానీ ఇప్పటికీ వాటిని సవరించిన పాపాన పోలేదని అన్నారు. అందుకే సిఐటియు ఈ నెల 1 నుండి 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా కనీస వేతనాల పెంపుదలకై క్యాంపెయిన్ నిర్వహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగానే లేబర్ కమిషనర్‌కి ఇచ్చే వినతిపత్రాలపై సామూహిక సంతకాల సేకరణ చేపట్టి వాటితో ఈ నెల 6న జరిగే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ధర్నాలో రామగుండం రైల్వే అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, కోశాధికారి ఎం.రామాచారి, సిఐటియు అనుబంధ తెలంగాణ రైల్వే కాంట్రాక్ట్ కార్మిక సంఘం, రామగుండం కమిటీ అధ్యక్షులు మాచర్ల అశోక్, ఉపాధ్యక్షులు యండి.యాసిన్, ప్రధాన కార్యదర్శి బొంకూరి మహేష్, కోశాధికారి తిరుపతి, ప్రదీప్, రాధిక, మల్లేష్ తదితరులున్నారు.

## ఎక్సైజ్ సిబ్బందికి నగదు పురస్కారాలు అందజేత

నేలకొండపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:

గంజాయి నిర్మూలన ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి ఎక్సైజ్, ప్రొహిబిషన్ స్టేషన్ కు చెందిన 6గురు ఎక్సైజ్ సిబ్బందికి సోమవారం హైదరాబాద్ లోని ఎక్సైజ్ భవన్ నందు నగదు, ప్రశంసా పత్రాలను రాష్ట్ర ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరక్టర్ కమలహాసన్ అందచేశారు. నగదు, ప్రశంసా పాత్రలను అందుకున్న వారిలో స్థానిక ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పి.శ్రీనివాసరావు, కానిస్టేబుల్స్ జె.రామారావు, యం.లాలు, వి.వెంకటేశ్వర్లు, ఎస్.బలరాం, డి.సునీత ఉన్నారు. ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందుకున్న ఎక్సైజ్ సిబ్బందిని పలువురు ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పద్మజ,ఎంపీఓ అనిల్ రెడ్డి,ఏపీవో సదానందం ఈ క్రింది ఎజెండా అంశాల పై పంచాయితీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మెట్లు,ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల తో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పద్మజ మాట్లాడుతూ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్,డిఎస్ఆర్ యాప్ ఎంట్రీ చేసి 202425 సంవత్సరం ఇంటిపన్ను వసూలు డిసిబి లైబ్రరీ సెస్ జమ చేయుట,ఎల్ఎస్ఆర్ దరఖాస్తు దారుల నుండి ఫీజు చెల్లించేలా చర్యలు,షార్ట్ ఫాల్ దరఖాస్తులను మరోసారి అప్లోడ్ చేయుట తీసుకొనుట విడబ్ల్యూఎస్సి ,ఈజి ఎస్ క్యాష్ బుక్ ల నిర్వహణ,అన్ని రికార్డు ల అప్డేట్,నర్సరీ నిర్వహణ, 202425 బడ్జెట్ తయారీ,జిపిడిపి ప్లాన్ ఎంటర్ చేయుట,ఎంపీడబ్ల్యు లకు ఇన్సూరెన్స్ కల్పించుట (అతి ముఖ్యం ) సెల్ టవర్ ల సమాచారం,గ్రామంలో ఉన్న అన్ని దుకాణం లు గుర్తించి రిజిస్టర్ వ్రాసి ట్రేడ్ లైసెన్స్ ల వసూలు చేయుట, 202425 డిమాండ్ లో ఇంటిపన్ను తొలగించుటకు శిథిలమైన ఇండ్లు, ఇల్లు ఉండి టాక్స్ లేని వాటిని గుర్తించి రిజిస్టర్ వ్రాయుట,సిసి చార్జీలు,తగ్గించేలా ప్లాన్ తయారు, థర్డ్ వైర్ లేని స్తంభాల వివరాలు, క్యాష్ ఇన్ హ్యాండ్ ట్రెజరీ లో జమచేయుట,ఐహెచ్ హెచ్ ఎల్ లబ్ధిదారుల డాక్యుమెంట్ వెరిఫికేషన్,ఇతర అంశాములపై తగు సూచనలు చేయడం జరిగింది.

## మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మనోహర్ రెడ్డి

చందుర్తి మార్చి 3 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో శ్రీ మడేలేశ్వర స్వామి విగ్రహ యంత్ర ప్రతిష్ట కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు, ఈ సందర్భంగా మడేశ్వర స్వామికి మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో నేరెళ్ళ బాబు, మారుపాక పర్శరాములు,బాల్ రెడ్డి, బైరగోని రమేష్, దుమ్మ అంజయ్య,అంజిబాబు, సత్తయ్య,గంగాధర్, పర్శ రాములు,మల్లేశం,శంకర్, విఠల్,సాగర్, బాల లచ్చయ్య, బొడిగే అనిల్ గౌడ్, వినీత్,రాజు, నర్సయ్య, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

## ఎలాంటి నోటీస్ లేకుండానే సస్పెండ్ చేశారు

ఎండపల్లి, ప్రభాతవార్త:



ఎలాంటి షోకాజ్ నోటీసులు కూడా ఇవ్వకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. బీసీలంటే అంత చిన్న చూపా.అంటూ మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన మాజీ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు,పార్టీ నుండి సస్పెండ్ కు గురైన మందపల్లి శ్రీనివాస్ ,,పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై ప్రెస్ మీట్ సమావేశం ఏర్పాటు చేసి స్పందించిన ఆయన.మండల బిజెపి అధ్యక్షులు ఏక పక్ష ధోరణి పై నిప్పులు చెరిగారు. ,బీసీ బిడ్డను కాబట్టే తనను పార్టీ నుంచి అన్యాయంగా సస్పెండ్ చేశారని.పార్టీలో చేరిన నాటి నుండి పార్టీ కార్యక్రమాలకు సమాచారం ఎందుకు ఇవ్వడం లేదు అని అడిగినందుకే తనపై వేటు వేశారని,తనకు కనీసం షోకాజ్ నోటీస్ ఇవ్వకుండానే పార్టీ నుండి సస్పెండ్ చేశారంటూ ఉద్వేగంతో కంట తడి పెట్టుకున్నారు,

## మహిళ పోగొట్టుకున్న బ్యాగు స్వచ్ఛదంగా అప్పగింత

### -బ్యాగులో 2 తులాల బంగారు ఆభరణాలు, రూ.50 వేల నగదు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మ నగర్ గ్రామానికి చెందిన సుందరగిరి అఖిల్ గౌడ్, భార్య ప్రసన్న లు హాస్పిటల్ పని నిమిత్తం సోమవారం మెట్పల్లికి బైక్ పై వచ్చే క్రమంలో పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్ ను పట్టణానికి చెందిన అబ్దుల్ రహీం స్వచ్ఛందంగా అప్పగించినట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు.ఎస్ ఐ తెలిపిన వివరాలు.. బాధితులు ద్విచక్ర వాహనంపై మెట్పల్లి కి చేరుకునేసరికి ,మహిళ వెంట తీసుకువచ్చిన బ్యాగ్ ఎక్కడో పడిపోగా.. వారు పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ కి ఫిర్యాదు చేశారు. అట్టి బ్యాగ్ గురించి వెంటనే బ్లూ కోల్ట్ సిబ్బందిని వేతకటానికి పంపించి వెతుకుతున్న సమయంలో అటుగా వెళ్తున్న మెట్ పల్లి కలానగర్ కు చెందిన అబ్దుల్ రహీం కు బ్యాగు దొరకగా.. అతను అట్టి బ్యాగును పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ కిరణ్ కుమార్ కు అప్పగించారు. అట్టి బ్యాగులో రెండు తులాల బంగారు చైను, ఒక బంగారు ఉంగ్నర,రూ. 50 వేల నగదు ఉండగా.. అట్టి బంగారం, నగదును స్వచ్ఛందంగా పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి ఎస్ ఐ సమక్షంలో ఫిర్యాదుదారునికి అప్పగించారు. అట్టి బ్యాగును తీసుకువచ్చి బాదితునికి అప్పగించిన అబ్దుల్ రహీం ను ఎస్ ఐ కిరణ్ కుమార్ అభినందించారు.

# ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:






ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ లోనీ సమావేశ మందిరంలో చీఫ్ సూపరిండెంట్ ,డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ , సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 28, పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్ గాని స్మార్ట్ వాచ్లు అనుమతి లేదని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రాలో సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడతాయని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రంలో ఫ్యాన్స్ లైటింగ్ వంటి ఏర్పాటు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి నారాయణ, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యాసంగిలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరు

**-రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**
**-యాసంగి సాగు నీటి సరఫరా,**
**గురుకులాల సందర్శనపై వీడియో కాన్ఫరెన్స్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.





యాసంగి పంటలో చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా, నీటి పారుదల శాఖ పని తీరుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. యాసంగిలో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునేలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు. సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు. రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్ఓ రాజేందర్, డిఎం శ్రీకాంత్, ఎస్సీ ఎన్పీడీసీఎల్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ వారికే నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

కాంగ్రెస్ పార్టీ కొరకు అహర్నిశలు శక్తి వంచన లేకుండా కష్టపడ్డ నిజమైన కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి అన్నారు. సోమవారం హైదరాబాద్ గాంధీభవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగోపాల్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికి నామినేటెడ్, పార్టీ పదవులు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి అయోధ్య గౌడ్ తదితరులు ఉన్నారు.



## మధ్యాహ్న భోజన చెల్లింపులకు ఆన్‌లైన్ ద్వారా చర్యలు

**-భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా**
**-మధ్యాహ్న భోజనంపై వీడియో కాన్ఫరెన్స్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




మధ్యాహ్న భోజన చెల్లింపులకు ఆన్‌లైన్ ద్వారా చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ, విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డితో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపుపై జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ, ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్‌లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్‌లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్‌లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



పట్టణ మున్సిపల్ పరిధిలో 12 వ వార్డులో సోమవారం మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 12,వ వార్డులో తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి అవగాహన కలిగిస్తూ ..ప్రజలు చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. వార్డులో తడి చెత్త, పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ చెత్తను వేరు చేసి ఇవ్వాలని, ఇంట్లో నుంచి వచ్చే పొడి చెత్తను పొడి వనరుల సేకరణ కేంద్రానికి తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల నుండి తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని లేకుంటే చెత్త సేకరించబడదని ప్రజలు మాకు సహకరించగలరని తెలిపినారు . పారిశుధ్యం పరిశుభ్రత స్వచ్ఛత కోసం మా సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్ ,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.